f /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
శనివారం
09-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 246
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


శ్రావణ మాసం, శనివారం, తిథి : దశమి సా.07.18 వరకు, నక్షత్రం: ఆరుద్ర, మ:02.26 వరకు, వర్జ్యం: ఉ.03.46-05.33 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.44-08.33 వరకు, రాహుకాలం: ఉ.09.10-10.41 వరకు



## అంతరిక్షంలోకి మనుషులే తరువాయి..

2

మరో కీలక ప్రయోగానికి సిద్ధమవుతోన్న ఇస్రో



## జీ20 లక్ష్యాలు ప్రపంచ వ్యాప్తం చేస్తం

జీ20 సమ్మిట్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉంది

ప్రధాని నరేంద్ర మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 :** జీ20 సమిట్ లక్ష్యాలను ప్రపంచం నలు మూలలకు విస్తరింపజేస్తామని, ఏ చిన్న అవకాశాన్ని వదులకోమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. జీ20కి ఇండియా అధ్యక్షత వహించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. దేశాల మధ్య ఉన్న విభేదాలు, అడ్డంకులు తొలిగిపోవడానికి, ప్రపంచానికి కొత్త ఎనర్జీ ఇవ్వడానికి జీ20 వేదిక

..మిగతా 2లో



## ఖర్గేకు అందని రాష్ట్రపతి విందు ఆహ్వానం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:** రాష్ట్రపతి శనివారం ఆతిథ్యమిస్తున్న జి20 విందు సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు ఆహ్వానం అందలేదు. ఈ విషయాన్ని ఆయన పార్టీ కార్యాలయ వర్గాలు శుక్రవారం తెలిపాయి. మాజీ ప్రధానులు మన్మోహన్ సింగ్, హెచ్‌డి దేవెగౌడలకు ఆహ్వానం అందినట్లు తెలిసింది. ఈ విందు

..మిగతా 2లో



## ఇండియా కూటమితో ప్రభుత్వంలో భయం

అందుకే పేరు మార్పు వ్యవహారం

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ

**లండన్, సెప్టెంబర్ 8 :** ఇండియాభారత్ పేరు మార్పు వివాదంపై మోదీ సర్కార్ లక్ష్యంగా విమర్శలు రాహుల్ గాంధీ గుప్పించారు. యూరప్ పర్యటనలో బిజీగా ఉన్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ విపక్ష ఇండియా కూటమిని చూసి పాలక బీజేపీకి వణుకు మొదలైందని, అందుకే దృష్టి మళ్లించే ఎత్తుగడలకు పాల్పడుతున్నారని

..మిగతా 2లో


### మంచిమాట

బాధ్యతలు
తీరిపోయాక జ్ఞానం
సంపాదించుకుందాం
అనుకున్నాడట ఇంకొకడు
మొదటి వాడు ఎప్పటికీ స్నానం
చేయలేదు రెండో వాడికి
ఎప్పటికి జ్ఞానం రాలేదు.

శుభోదయం

మహిళల జీవితాలు మార్చేందుకే

# మహాశక్తి పథకం




డబ్బు, భూమి కాదు.. ప్రజలే నా ఆస్తి: చంద్రబాబు

మహిళలను శక్తివంతులుగా తీర్చిదిద్దడమే టీడీపీ లక్ష్యం

దిశా చట్టానికి దశ.. దిశ లేదు

వైసీపీ పాలనలో ఆడబిడ్డలకు రక్షణ లేదు

వైసీపీలో జగన్ సహా ఎంపీలు, ఎమ్మెల్యేల్లో ఎక్కువ మంది నేరస్తులే

ధనికులు ఎక్కువవుతున్నారు.. పేదవాళ్లు మాత్రం బాగుపడట్లేదు

కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం..

ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యం

ప్రతి కుటుంబానికి న్యాయం చేయడమే

'బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ' ప్రధాన ఉద్దేశం

నారా చంద్రబాబు నాయుడు

**బనగానపల్లి, సెప్టెంబర్ 8 (మనం న్యూస్) :**

మహిళల జీవితాలు మార్చేందుకే మహాశక్తి పథకం రూపొందిచామని అధికారంలోకి రాగానే అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపుతామని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా బనగానపల్లెలో మహిళా ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ...'మహిళా ప్రజావేదిక కార్యక్రమానికి విచ్చేసిన నా ఆడపడుచులందరికీ స్వాగతం.. సుస్వాగతం. మీతో కలిసి మీ అభిప్రాయాలు, ఆలోచనలు పంచుకోవడం ఆనందించాల్సిన విషయం. గతంలో డ్వాక్రాసంఘాల ఏర్పాటుకు ముందు ఇలానే ఆడబిడ్డలతో సమావేశమయ్యాను. ఇప్పుడు మీకోసమే 'మహాశక్తి' కార్యక్రమం తీసుకొచ్చాను. దానిలో భాగంగా చరిత్రలో గతంలో ఏంచేశామో ఆలోచిస్తేనే భవిష్యత్ లో ఎలా ముందుకెళ్లాలో తెలుస్తుంది. ఆడబిడ్డలు అన్నిరంగాల్లో మగవారితో సమానంగా రాణించాలని ఎన్టీఆర్ గారు ఆలోచించారు. మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారు. వారి ఉన్నత విద్యకోసం మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారు. రాజకీయాల్లో కూడా వారిని ప్రోత్సహించి, స్థానిక సంస్థల్లో వారికోసం 9 శాతం రిజర్వేషన్లు

..మిగతా 2లో

## నేడు జీ-20 సదస్సు..

భద్రత గుప్పిట్లో ఢిల్లీ నగరం

వాహనాల రాకపోకలపై నిషేధం

రెండ్రోజుల సదస్సుకు భారీ భద్రత

ఢిల్లీ చేరుకున్న రుషి సునాక్




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 :** నేడు రేపు ఢిల్లీ వేదికగా జి20 సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఇప్పటికే వివిధ దేశాధినేతలు ఢిల్లీకి చేరుకుంటున్నారు. ఇంగ్లండ్ ప్రధాని రుషి సునాక్ రాజధానికి చేరుకున్నారు. వీరికి ఘనంగా స్వాగతం పలికారు. జి20 సదస్సు నేపథ్యంలో భద్రత కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా భద్రత విషయంలో చాలా జాగ్రత్తలు వహిస్తోంది. ప్రపంచ దేశాలకు చెందిన అధినేతలు, ప్రతినిధులు వస్తుండడం వల్ల సెక్యూరిటీలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్య లు చేపడుతోంది. సమావేశాలు జరిగే వేదిక సమీపంలో సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తోంది. ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి రానున్నాయి. దాదాపు నాలుగు రోజుల పాటు నిఘా నీడలోనే ఉండనుంది. గూడ్స్ వెహికిల్స్ తిరగకుండా ఆంక్షలు విధించారు పోలీసులు. ట్యాక్సీలు, ఆటోలకూ ఈ ఆంక్షలు వర్తిస్తాయి. ఇప్పటికే ఢిల్లీ ప్రభుత్వం ఓ గెజిట్ విడుదల చేసింది. మొత్తం నగరాన్ని రక్షిత జోన్‌గా ప్రకటించింది. కేవలం అధికారిక వాహనాలకు మాత్రమే అనుమతినివ్వనుంది. హౌజ్ కీపింగ్, క్యాటరింగ్, వేస్ట్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్స్‌కి సంబంధించిన వెహికిల్స్‌కి ఈ ఆంక్షల నుంచి మినహాయింపునిచ్చింది. ఫుడ్ డెలివరీ సర్వీసెస్‌తో పాటు, మార్కెట్‌లను పూర్తి స్థాయిలో రెండు రోజుల పాటు మూసివేయ నున్నారు. ఈ కంట్రోల్డ్ జోన్‌లోకి ఫ్లిప్‌కార్ట్,అమెజాన్‌తో పాటు స్విగ్గీ, జొమాటోలకూ అనుమతి లేదు. మెక్సికన్, యూరోపియన్ యూనియన్

..మిగతా 2లో

సమాధానం చెప్పకుండా

# కుంటి సాకులు



చట్టం తన పని తాను చేసుకుపోతుంది

చంద్రబాబు భయపడుతున్నాడు

దొంగతనం చేశానని తెలిసే నాటకం

చంద్రబాబుపై అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు

**అమరావతి, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** టీడీపీ అధినేత చంద్రబాబుపై మంత్రి అంబటి రాంబాబు తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబుకి ఐటీ నోటీసులు ఇచ్చారు.. అవంటే ఎందుకు అంత భయమని అన్నారు. దొంగ తనం చేశానని తెలిసే చంద్రబాబు భయపడుతున్నాడని మంత్రి ఆరోపించారు. నోటీసులు ఇచ్చిన అధికారులను చంద్రబాబు ఎదురు ప్రశ్నిస్తున్నాడని

..మిగతా 2లో

# దేశం దాటించినా.. బాబు తప్పించుకోలేరు

నేను తప్పు చేయలేదని ఎందుకు చెప్పడం లేదు?

చంద్రబాబు చంద్రమండలం వెళ్లినా అరెస్ట్ తప్పదు

చంద్రబాబు మాజీ పీఏ శ్రీనివాస్, మనోజ్ పార్థసానీని ఎందుకు దేశం దాటించారు

మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** దొంగ పనులు చేసే చంద్రబాబును ఎందుకు అరెస్ట్ చేయకుడదని మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు. చంద్రబాబు ఐటీ నోటీసులకు సంబంధించి ఇద్దరు విదేశాలకు పరారయ్యారని

..మిగతా 2లో



## ఢిల్లీ లిక్కర్ స్కాంలో సంచలనం

అప్రూవర్‌గా మారిన వైసీపీ ఎంపీ మాగుంట!

చర్చనీయాంశంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు

**న్యూఢిల్లీ/అమరావతి, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** దేశంలోనే సంచలనం సష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు.. తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు సష్టిస్తూనే ఉంది. కాగా.. ఈ కేసులో తాజాగా సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తర్వాత తీవ్ర స్థాయిలో ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో నేత.. వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి. కాగా.. ఈ కేసులో మాగుంట కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో మరో నిందితునిగా ఉన్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ ఇప్పటికే అప్రూవర్‌గా మారిపోగా.. ఇప్పుడు శ్రీనివాసులు రెడ్డి

..మిగతా 2లో

# 20 నుంచి అసెంబ్లీ సమావేశాలు

అసెంబ్లీకి ముందుగా కేబినెట్ భేటీ

బడ్జెట్ సమావేశాల తరవాత మళ్లీ భేటీ

ఈ నెల 11న రాత్రి సీఎం జగన్ లండన్ నుంచి తిరిగి రాక

సీఎం జగన్ తిరిగి వచ్చాక తేదీల ఖరారు




**అమరావతి, సెప్టెంబర్ 8 (మనం న్యూస్):** అసెంబ్లీ సమావేశాలె 20వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని అధికార వర్గాల సమాచారం. ఈ సమావేశాలు వారం రోజుల పాటు కొనసాగే అవకాశాలున్నాయి. అసెంబ్లీకి ముందుగా కేబినెట్ భేటీ అవుతుంది. ఆ తర్వాత అసెంబ్లీ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయి ఆరు నెలలు కావస్తోంది. ఆరు నెలల వ్యవధిలో మరోసారి సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ నెల 24కి 6 నెలల గడువు తీరిపోతుండటంతో.. సమావేశాల అవసరం ఏర్పడింది. ఇప్పుడు జరగబోయే సమావేశాల్లో అయినా చర్చ సజావుగా జరుగుతుందేమో చూడాలి. వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలతోపాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఎన్నికల ఏడాదిలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి

..మిగతా 2లో



## నేను టిడిపిలోనే ఉన్నా.. ఎంపిగా పోటీ చేస్తా

చంద్రబాబు నిజాయితీ కలిగిన రాజకీయనేత

విజయవాడ ఎంపి కేశినేని నాని వ్యాఖ్య

2

## స్కిల్ యూనివర్స్ పేరుతో డ్యాష్ బోర్డు ఏర్పాటు



నైపుణ్యాభివద్ధి, శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలలో అధ్యాపక నియామకాలకు దిశానిర్దేశం

విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి బుగ్గన అధ్యక్షతన సమీక్ష

సాంకేతిక విద్య, ఉపాధి శిక్షణపైనా మంత్రి బుగ్గన సమీక్ష

ఆధార్ లాగ్ ఇన్, కాప్చ పాస్ వర్డ్‌తో ఎవరైనా సులభంగా లాగిన్ అయ్యేలా తీర్చిదిద్దుతున్నాం

ఏపీఎస్ఎస్డీసీ ఎండీ

7

## అంతరిక్షంలోకి మనుషులే తరువాయి..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 : వరుస విజయాలతో ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్న ఇస్రో మరో భారీ ప్రాజెక్టును వేగవంతం చేసింది. చంద్రయాన్, మంగళ్యాన్, ఆదిత్యాయన్.. నెక్ట్స్ గగన్ యాన్.. భారత్ చేస్తున్న తొలిమ్యాన్ మిషన్ పనులను స్పీడప్ చేసింది ఇ స్రో.. అందుకు సంబంధించిన కీలక ప్రయోగం త్వరలో జరపనుంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) గగన్‌యాన్ వన్ ప్రయోగాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. చంద్రయాన్, మంగళ్యాన్, ఆదిత్యాయాన్ అంతకు మించిన ఎఫర్ట్ తో ఇస్రో చేస్తున్న ప్రయోగం గగన్ యాన్. భారత్ చేస్తున్న తొలి మ్యాన్ మిషన్ కావడంతో ఇస్రో ఏమాత్రం అశ్రద్ధ చూపడం లేదు. అసలు ప్రయోగానికి ముందుగా జరిగే ప్రయోగాత్మక ప్రయోగాలను ఒకటికి రెండు సార్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల విశాఖపట్నం, గుజరాత్, తమిళనాడులో కీలకమైన ప్రయోగాలను గగన్ యాన్ కోసం ముందస్తు పరీక్షలను చేపట్టారు. బెంగళూరు నుంచి గగన్ యాన్ ప్రయోగానికి సంబంధించి క్రూ మాడ్యూల్‌ను శ్రీహరికోటకు తరలిస్తున్నారు. అయితే ఏడాదిలో రోదసిలోకి వ్యోమగాములను పంపించి తిరిగి సురక్షితంగా భూమి పైకి తెచ్చే గగన్‌యాన్1 మ్యాన్ మిషన్ ప్రయోగాన్ని నిర్వహించే లక్ష్యంతో ఇస్రో పనిచేస్తుంది. అందులో భాగంగానే అక్టోబర్ మూడవ వారంలో గగన్ యాన్ ప్రయోగానికి సంబంధించి క్రూ మాడ్యూల్ ఎస్కేప్ సిస్టమ్‌గా పిలచే.. ప్రయోగాన్ని ప్రయోగించేందుకు ఇస్రో సన్నాహాలు సిద్ధం చేస్తోంది. ఇస్రో ఈ గగన్ యాన్ ప్రయోగాన్ని నిర్వహించేందుకు శాస్త్రవేత్తలు ఇప్పటికే పలు రకాల పరీక్షలు విజయవంతంగా నిర్వహించి తమ సామర్థ్యాన్ని నిరూపించారు. ఈ పరీక్షలు విజయవంతంగా నిర్వహించి ఇప్పుడు గగన్‌యాన్ రాకెట్ ప్రయోగానికి సంబంధించి ప్రయోగాత్మక ప్రయోగంగా జరిపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు.

## నేడు జీ-20 సదస్సు..

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులు ఢిల్లీకి రానున్నారు. అయితే...ఎక్కువ మంది అధినేతలు, ప్రతినిధులు మాత్రం రేపు వచ్చేందుకు ఎలాన్ చేసుకున్నారు. విఐపిలను ఆహ్వానించేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేసింది. వీవీఐపీల విమానాలు ల్యాండ్ అయ్యేందుకు పాలం టెక్నికల్ ఎయిర్‌పోర్ట్‌లో ఏర్పాట్లు చేశారు. అతిథులకు ప్రత్యేక శాకాహార వంటలు తయారు చేయనున్నారు. బంగారం, వెండి పాత్రల్లో అతిథులకు వడ్డించనున్నారు. వెండి గ్లాస్‌లపై జాతీయ పక్షి అయిన నెమలిని చెక్కించారు. వీటితోనే డ్రింక్స్ అందించనున్నారు. జీ20 సదస్సుకు హాజరు కాబోతున్న వివిధ దేశాల అధ్యక్షులు, ప్రధానులు, ఇతర నేతల సతీమణులకు ప్రత్యేక విందు ఇచ్చేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఢిల్లీలోని జైపూర్ హౌస్‌లో స్పె షల్‌గా మధ్యాహ్న విందు ఇవ్వాలని అనుకుంటున్నారు. ఈక్రమంలోనే అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన మెనూలో చిరు ధాన్యాల ఆహార పదార్థాలను కూడా చేర్చారు. నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడ్రన్ ఆర్ట్ కు కేంద్రమైన జైపూర్ హౌస్‌లో ప్రత్యేక పెయింటింగ్స్, పేరొందిన శిల్పాలు, అద్భుతమైన ఫొటోలతో పాటు అనేక రకాల కళాకృతులు ఉన్నాయి.

## జీ20 లక్ష్యాలు ప్రపంచ వ్యాప్తం చేస్తం : మోడీ

(మొదటిపేజీ తరువాయి)

కానుందని అభిప్రాయపడ్డారు. సమిట్‌కు అధ్యక్షత వహించే దేశంగా ప్రతి ఒక్కరి స్వరం వినిపించేలా అవకాశాలను విస్తరింపజేస్తామని చెప్పారు. 125 దేశాల నుంచి పాల్గొన్న వాయిస్ ఆఫ్ గ్లోబల్ సమిట్.. ఇండియా అధ్యక్షత వహించిన కార్యక్రమాల్లో అగ్రగామిగా ఉందన్నారు. అసమ్మతిపై ఐక్యత విజయం సాధించే ప్రపంచాన్ని పెంపొందించే సహకార బీజాలను నాటడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. ఈ మేరకు మోదీ తన బ్లాగ్లో ఒక ప్రెస్‌నోట్‌ను గురువారం రిలీజ్ చేశారు. ''మానవ జీవితాన్ని మెరుగుపరచడానికి మేము ఒకే గ్రహంగా కలిసి వస్తున్నాం. మేము అభివృద్ధి కోసం ఒక కుటుంబంలా ఒకరికొకరు మద్దతు ఇస్తున్నాం. సమాన, ఉజ్వల భవిష్యత్తు కోసం మేము కలిసి ముందుకు సాగుతున్నాం'అని మోదీ పేర్కొన్నారు. కరోనా తర్వాత ప్రపంచ దేశాల పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. గ్లోబల్ సౌత్ నుంచి ఇన్పుట్లు, ఆలోచనలను సేకరించడానికి ఇది ఒక ముఖ్యమైన వేదిక అన్నారు. వాతావరణ మార్పుల కారణంగా, ఆహారం, పోషకాహార భద్రత పెద్ద సవాల్‌గా మారిందన్నారు. దీన్ని ఎదుర్కోవడంలో మిల్లెట్స్ లేదా శ్రీఅన్నా గొప్ప సహాయం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఇది క్లైమేట్ స్మార్ట్ అగ్రికల్చర్‌ను కూడా ప్రోత్సహిస్తుందన్నారు. అంతర్జాతీయ మిల్లెట్ ఇయర్‌లో.. శ్రీఅన్నను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లామని వివరించారు.

## ఇండియా కూటమితో ప్రభుత్వంలో భయం

(మొదటిపేజీ తరువాయి)

దుయ్యబట్టారు. అయితే ప్రభు త్వంలో భయం పట్టుకుందని, నా దృష్టిలో పేరు మార్పు వ్యవహా రం భయం నుంచి వచ్చిన స్పందన అని రాహుల్ పేర్కొన్నారు. బెల్జియంలోని బ్రసెల్స్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీ సర్కార్‌పై తమ పార్టీ అదానీ వ్యవహారం, క్రోనీ క్యాపిటలిజంపై విరుచుకుపడినప్పుడల్లా ఆయన ప్రజల దృష్టిని మరల్చేందుకు సరికొత్త డ్రామాతో ముందు కొస్తారని ఆరోపించారు. విపక్ష కూటమి పేరు ఇండియా ఇప్పుడు మోదీ ప్రభుత్వంలో వణుకు పుట్టిస్తోందని అన్నారు. ఇండియా కూటమి పేరు ప్రధానిని చికాకు పెడుతున్నదని, అది ఎంతగా అంటే దేశం పేరు మార్చేటంతగా అంటూ ఇది అసంబద్ధమని రాహుల్ మోదీ సర్కార్‌పై మండిపడ్డారు. దేశాన్ని ఇండియాభారత్ అని రెండు పేర్లతో పిలవడం అద్భుతమైన ఆలోచన అని రాహుల్ పేర్కొన్నారు. ఇండియా రాష్ట్రాల సమాఖ్య అని రాజ్యాంగం పేర్కొందని, తన సభ్యులతో సంప్రదింపులు జరపడం ద్వారా సమాఖ్యను బలోపేతం చేయడం కీలకమన్నారు. దేశభవితవ్యాన్ని మార్చేందుకు కాషాయ సర్కార్ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారాన్ని కేంద్రీకృతం చేయాలని, సంపద కొద్దిమందికే పరిమితం చేయాలని, భారత ప్రజల మధ్య సంప్ర దింపులను నియంత్రించాలన్నది బీజేపీ విజన్ అని దుయ్యబట్టారు. దేశంలో గాంధీ, గాడ్సే విజన్‌ల మధ్య పోరాటం జరుగుతున్నదని రాహుల్ అభివర్ణించారు. దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థలను కాపాడుకుంటూ ప్రజల గొంతుకగా నిలవాలన్నదే తమ పార్టీ ఆకాంక్ష అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## ఖర్గేకు అందని రాష్ట్రపతి విందు ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశానికి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ జి20 ఆహ్వాన పత్రికలో ఇండియాకు బదులుగా భారత్ అని ప్రస్తావించడం పెద్ద వివాదాన్నే సృష్టించింది. అధికారి ఆహ్వానాలలో మొదటి సారి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా బదులుగా ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని పేర్కొనడం సంచలనం సృష్టించింది.




# మహిళల జీవితాలు మార్చేందుకే మహాశక్తి పథకం

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశపెట్టారు. ఆ మహానుభావుడు తీసుకొచ్చిన 9 శాతం రిజర్వేషన్లను నేను 33 శాతానికి పెంచాను. చట్టసభల్లో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనేది నా కోరిక.. డిమాండ్. దానికోసం నేను ఎప్పుడూ ఆడబిడ్డలకు అండగానే ఉంటా.. అవసరమైతే పోరాడతాను. ఒకప్పుడు గ్రామాల్లో పాఠశాలలు లేకపోతే, ఆడపిల్లల ఇబ్బంది గమనించి, ప్రాథమిక విద్యకోసం ప్రతి కిలోమీట ర్ కు ఒక ఎలిమెంటరీ స్కూల్, మూడు కిలోమీటర్లకు ఒక అప్పర్ ప్రైమరీ స్కూల్, 5 కిలోమీటర్లకు ఒక హైస్కూల్, మండలానికి ఒక జూనియర్ కాలేజీ, రెవెన్యూ డివిజన్‌కు ఒక ఇజనీరింగ్ కాలేజీ, జిల్లాకొక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయించాను. దానివెనకున్న ముఖ్యఉద్దేశం స్త్రీవిద్యే. 30 సంవత్సరాల కంటే ముందే ఆడబిడ్డల చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, వారి తెలివితేటలతో ఒనగూరే ఫలితాలను గుర్తించాను. జనాభాలో 50శాతం మహిళలు ఉంటే, అందరూ చదువుకునేలా చేశాం. ఆడబిడ్డలు చిన్నతనం నుంచే వివక్షత ఎదుర్కొంటారు. పుట్టినప్పటినుంచి యుక్త వయస్సు వరకు తల్లిదండ్రులపై, తరువాత భర్తలపై, అనంతరం బిడ్డలపై ఆధారపడే పరిస్థితి. చిన్నచిన్న ఖర్చులకు కూడా వారినే అడగాల్సిన పరిస్థితి. ఆర్థిక స్వాతంత్ర్యం లేకుండా బతికేశారు. అలాంటి జీవితాలను డ్వాక్రాసంఘాల తో ఉన్నతంగా తీర్చిదిద్దాను. మహిళా శక్తి ప్రభావం ఎలా ఉంటుందో, దాని ఫలితాలు ఎలా ఉంటాయో డ్వాక్రా సంఘాలతో చేసి చూపించాను. డ్వాక్రామహిళలు విదేశాల్లో కూడా ఉపన్యాసాలిచ్చారు. అదీ తెలుగుదేశం మీకు అందించిన గొప్ప అవకాశం. ఇప్పుడు నూటికి 75శాతం ఆడవారే ఎక్కువ

..మిగతా 7లో

## డబ్బు, భూమి కాదు.. ప్రజలే నా ఆస్తి: చంద్రబాబు

పేదవాళ్లను ఆర్థికంగాపైకి తీసుకొచ్చి.. వాళ్లను ధనికులను చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచబోమని.. సౌర, పవన విద్యుత్ను తీసుకొస్తామని చెప్పారు. ధనికులు ఎక్కువవుతున్నారు. పేదవాళ్లు మాత్రం బాగుపడట్లేదు. అందుకే ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యంతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. పేదవాళ్లందరినీ భాగస్వాములను చేయడంపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. ప్రజల ద్వారా సంపద సృష్టించి వారిని ధనికులను చేయాలి. అనేక ఆలోచనలు చేసి అభివృద్ధికి నాంది పలకాలి. సమర్థత పెంచడానికి, ప్రైవేటు పెట్టుబడులు తీసుకురావడానికే ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. డబ్బు, భూమి కాదు.. ప్రజలే నా ఆస్తి అని చంద్రబాబు అన్నారు.

## సీట్లు ముందే ప్రకటించం.. సర్వే తర్వాతే నిర్ణయిస్తాం: చంద్రబాబు

వైసీపీ అధికారంలోకి వచ్చాక రాయలసీమ ప్రాజెక్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు మండిపడ్డారు. 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా నంద్యాల రాజ్ థియేటర్ సెంటర్లో నిర్వహించిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. తాము తెచ్చిన విమానాశ్రయాన్ని జగన్ మళ్లీ ప్రారంభించారని ఎద్దేవా చేశారు. నందికొట్కూరుకు సీడ్ హబ్ వస్తే ఉపాధి అవకాశాలు పెరిగేవన్నారు. రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని, తాము అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చారు. సీట్లు ముందే ప్రకటించం.. సర్వే చేయించిన తర్వాతే అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. తాను పోటీ చేసే సీటుపైనా ముందుగానే నిర్ణయం ఉండదని చంద్రబాబు తెలిపారు. ఓర్వకల్లులో 10వేల ఎకారల్లో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేస్తే.. పరిశ్రమలు రప్పించలేకపోయారని విమర్శించారు.

# నేను టిడిపిలోనే ఉన్నా.. ఎంపిగా పోటీ చేస్తా

విజయవాడ, సెప్టెంబర్ 8 (మనం న్యూస్): తాను టిడిపిలోనే ఉన్నానని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచే ఎంపీగా పోటీ చేస్తానని కేశినేని నాని స్పష్టం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు దేశ రాజకీయాల్లోనే నిజాయితీ కలిగిన వ్యక్తి అని.. అవినీతి మచ్చ లేని నాయకుడు అని ఎంపీ కేశినేని నాని ప్రశంసించారు. ఐటీ నోటీసులు పెద్ద విషయం కాదని.. దానికి వివరణ ఇస్తారని.. ఇవన్నీ తాత్కాలికమేనన్నారు. విజయవాడలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తాను టీడీపీలోనే ఉన్నానని.. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచే ఎంపీగా పోటీ చేస్తానని కేశినేని నాని స్పష్టం చేశారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఉన్న కింది స్థాయి నాయకులు ఇప్పటికీ కూడా చంద్రబాబు వద్దకు తీసుకువెళ్లక పోవడం దురదృష్టకరమన్నారు.వారిని రాజకీయంగా ఎదగకుండా ఈ ప్రాంతం వాళ్లు వాడుకోని వదిలేశారన్నారు. రాజకీయాల్లో ప్రజాసేవ మాత్రమే ముఖ్య పదవులు అవే వస్తాయన్నారు. పొత్తుల విషయం అధిష్టానం చూసుకుంటుందని కేశినేని నాని అన్నారు. నోటీసులు వచ్చినా సమాధానం చెప్పుకునే నిబద్ధత,కమిట్ మెంట్ చంద్రబాబు వద్ద ఉంది .. నిస్వార్థంగా అవినీతి మచ్చ లేకుండా రాష్ట్రఆన్ని ఏలిన వ్యక్తి చంద్రబాబు కేశినేని స్పష్టం చేశారు. నోటీసులు ఇవ్వడం రాజకీయపరమైంది. ఇది చాలా రొటీన్ విషయమన్నరా?. నోటీసులు రాజకీయపరంగా చిన్న ఈక్వేషన్ మాత్రమే డైరీలో చంద్రబాబు తాలూకా చీకి, జకి ఇచ్చినట్లు రాసుకుంటారు... అలా రాసుకుంటే చంద్రబాబుకు ముట్టినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. నాకు తెలిసి అలా జరిగి ఉండరన్నారు. ఇండియా పాలిటిక్స్‌లో అవినీతి మరక అంటని కొద్ది మందిలో చంద్రబాబు ఒకరన్నారు. ఈ రాష్ట్రం కోసం 40 ఏళ్లు కష్టపడి అవినీతి మచ్చ లేని వ్యక్తి చంద్రబాబు అని స్పష్టం చేశారు. కేశినేని నాని ఇటీవలి కాలంలో టీడీపీకి కాస్త దూరంగా ఉంటున్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కూడా పాల్గొనలేదు. దీంతో ఆయన టీడీపీకి దూరమవుతారన్న చర్చ జరుగుతోంది. కేశినేని నాని సోదరుడు శివనాథ్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇద్దరికీ అభిప్రాయబేధాలున్నాయి. తనకు టిక్కెట్ ఇవ్వకపోతే ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని.. కేశినేని నాని చెబుతున్నారు. అయితే ఇప్పుడు మాత్రం తన ఐడియాలజీ టీడీపీనేనని అంటున్నారు. తాను టీడీపీ తరపునే పోటీ చేసి మూడో సారి ఎంపీగా పార్లమెంట్‌కు వెళ్తానని చెబుతున్నారు. దీంతో ఆయన మనసు మార్చుకున్నారన్న వాదన వినిపిస్తోంది. విజయవాడ టీడీపీలో వర్గ పోరాటం ఎక్కువగా ఉంది. ఒకరంటే ఒకరికి పడని పరిస్థితి ఉంది.

అందుకే.. కార్పొరేషన్ ఎన్నికల్లోనూ టీడీపీ ఓడిపోయిందన్న అభిప్రాయం ఉంది. అయితే ఎవరూ వెనక్కి తగ్గకపోవడంతో.. బెజవాడ టీడీపీలో ఎవరికి వారే అన్నట్లుగా పరిస్థితి మారింది. చంద్రబాబు అసంతృప్తిని సర్దుబాటు చేయాల్సి ఉంది. ఈ లోపు కేశినేని నాని అసంతృప్తి సంచలనం సృష్టించింది. మళ్లీ ఇప్పుడు ఆయన సర్దుకున్న సూచనలు కనిపిస్తున్నాయి.

## దేశం దాటించినా.. బాబు తప్పించుకోలేరు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. చంద్రబాబు చంద్రమండలం వెళ్లినా అరెస్ట్ తప్పదు. చంద్రబాబు మాజీ పీఏ శ్రీనివాస్, మనోజ్ పార్థసానీని ఎందుకు దేశం దాటించారని ప్రశ్నించారు. ఒకరిని దుబాయ్, మరొకరిని అమెరికా ఎందుకు పంపించారని నిలదీశారు. వారిని దేశాలు దాటించినా.. చేసిన తప్పు నుంచి చంద్రబాబు తప్పించుకోలేరన్నారు. అరెస్ట్ పేరుతో చంద్రబాబు సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి అమర్నాథ్ విమర్శించారు. బాబు సహకరించిన దొంగలు ఎక్కడ దాక్కున్న లాక్కొస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు చంద్రమడలం వెళ్లిన అరెస్ట్ తప్పదని పేర్కొన్నారు. నేను తప్పు చేయలేదని చంద్రబాబు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు అవినీతిపై తోడు దొంగలు ఎందుకు నోరు మెదపడం లేదని మండిపడ్డారు. పవన్, సీపీఐ నారాయణ, పురంధేశ్వరి ఎందుకు మాట్లాడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో సంచలనం

(మొదటిపేజీ తరువాయి)

కూడా అప్రూవర్‌గా మారిపోయారు. శుక్రవారం సాయంత్రం అప్రూవర్‌గా మారిన ఎంపీ.. ఈ కేసుకు సంబంధించిన కీలక సమాచారాన్ని ఈడీ అధికారులకు అందించినట్టు తెలుస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు రేపిన ఈ ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు ఇప్పుడు మరింత హాట్ టాపిక్‌గా మారింది. అయితే.. ఈ కేసుకు సంబంధించి కీలక పాత్ర పోషించిన సౌత్ గ్రూప్‌లో మాగుంట తండ్రీ కొడుకులు కీలకంగా వ్యవహరించినట్లు తీవ్ర ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే.. ఎంపీ మాగుంట, ఆయన కొడుకు రాఘవ ఇద్దరూ అప్రూవర్లుగా మారడంతో ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు ఇప్పుడు మరింత ఉత్కంఠగా మారింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో స్పీడ్ పెంచిన ఈడీ అధికారులు.. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి నగదు బదిలీపై పూర్తి ఫోకస్ పెట్టింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుపై ఈడీ అధికారులు పూర్తి ఫోకస్ పెట్టగా.. ఇప్పుడు ఎంపీ మాగుంటి అప్రూవర్‌గా మారటం మాత్రం ఊహించని పరిణామమేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అయితే.. ఇప్పటి వరకూ అప్రూవర్లుగా మారిన వారిలో చాలా మంది సౌత్ గ్రూప్‌నకు చెందిన వారే కావడం ఆలోచించదగిన విషయం. ఈ కేసులో ప్రధానంగా వినిపిస్తున్న ఇండో స్పిరిట్ కంపెనీలో కీలక భాగస్వామ్యం మాగుంటదే కావటణ గమనార్హం. అయితే.. అప్రూవర్‌గా మారిన మాగంటి ఈడీకి ఏమేం సమాచారం ఇచ్చారు..? ఎవరెవరి గురించి బయటపెట్టారు..? అనేది ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# సమాధానం చెప్పకుండా కుంటి సాకులు

(మొదటిపేజీ తరువాయి)

దుయ్యబట్టారు. చంద్రబాబు ముడుపులు తీసుకున్న మాట నిజం అని అధికారులు నిర్ధారించుకున్న తర్వాత అధికారులు నోటీసులు ఇచ్చి ఉంటారని అంబటి పేర్కొన్నారు. మరోవైపు చంద్రబాబును అరెస్ట్ చేస్తారని ఆయనే చెప్పుకుంటున్నారని మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. తప్పు చేస్తే ఎవరినైనా అరెస్ట్ చేస్తారు.. చంద్రబాబు ఏమన్నా పెద్ద మగాడా అరెస్ట్ చేయకుండా ఉండడానికి అని విమర్శలు గుప్పించారు. తప్పు చేసిన వారు దుబాయ్ వెళ్లినా, అమెరికా వెళ్లినా అరెస్ట్ తప్పదన్నారు. పోలీసుల మీద రాళ్లు వేసి దాడులు చేస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని మంత్రి తెలిపారు. ఆంధ్ర రైతులు నీటి ఎద్దడి పరిస్థితిలో ఉన్నారని అంబటి అన్నారు. 122 ఏళ్లలో ఎప్పుడు ఈ పరిస్థితి లేదని.. దీనికి కారణం చంద్రబాబు అని ప్రజలు అనుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. నీటి ప్రాజెక్టుల వద్ద చంద్రబాబు ముదనష్టపు కాలు పెట్టడం వల్లే నీటి ప్రాజెక్ట్‌లు ఎండి పోతున్నాయని అనుకుంటున్నారని విమర్శించారు. నిజం ఏంటో ప్రజలే నిర్ణయిస్తారని.. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరు తడి పంటల పై రైతులు దష్టి పెట్టాలని కోరారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో వర్షాలు లేవన్నారు. సాగర్ పరిధిలో పరిస్థితిని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నామని అంబటి రాంబాబు తెలిపారు. చంద్రబాబు ముడుపులు తీసుకున్నారు అన్న మాట వాస్తవం అని విచారణలో తేలిన తర్వాతే ఐటీ అధికారులు నోటీసులు ఇచ్చి ఉంటారని నీటి పారుదలశాఖ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. ఐటీ ఇచ్చిన నోటీసులకు సమాధానం చెప్పకుండా చంద్రబాబు కుంటి సాకులు చెబుతున్నారని విమర్శించారు. వ్యవస్థలను మేనేజ్ చేసి తప్పించుకోవడం చంద్రబాబు అలవాటేనని దుయ్యబట్టారు. చంద్రబాబు వ్యవహారంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు అంబటి. యువగళం పాదయాత్రలో తమిళనాడు నుంచి జనాన్ని తీసుకువచ్చి తిప్పుతున్నారని, పుంగనూరులో లాగా పోలీసులపై దాడి చేయాలని చూస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. చంద్రబాబు ప్రాజెక్టు దగ్గర ముదరష్టపు కాలు పెట్టడం వల్లే వర్షాలు పడటం లేదని ప్రజలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తప్పు చేశాడు కాబట్టే నోటీసులు బయపడుతున్నాడు. నోటీసులు ఇచ్చిన అధికాకారులను చంద్రబాబు ఎదురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు నిర్ధారించుకున్నకే నోటీసులుకు ఇచ్చి ఉంటారు. తప్పు చేస్తే ఎవరినైనా ఎక్కడైనా అరెస్ట్ చేశారు. చంద్రబాబనును అరెస్ట్ చేస్తారని ఆయనే ప్రచారం చేసుకుంటున్నాడు అని పేర్కొన్నారు.

# 20 నుంచి అసెంబ్లీ సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

విషయంలో మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశముంది. పొరుగు రాష్ట్రం తెలంగాణలో ఎన్నికల ఏడాది కేసీఆర్ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. బీసీ బంధు, మైనార్టీ బంధు, పోడు పట్టాల పంపిణీ, వివిధ నోటిఫికేషన్లు వంటి నిర్ణయాలతో ప్రజల్ని ఆకట్టుకోవాలని చూసింది. ఇటు ఏపీలో కూడా సేమ్ సీన్ రిపీటయ్యే అవకాశముంది. ఆ నిర్ణయాలను అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం ప్రకటిస్తుందని అంటున్నారు. దీనికి సంబంధించి కేబినెట్‌లో చర్చిస్తారని తెలుస్తోంది. ఈ నెల 11న రాత్రి సీఎం జగన్ లండన్ నుంచి తిరిగి వస్తారని తెలుస్తోంది. జగన్ తిరిగి వచ్చిన తర్వాత పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్ ఛార్జిలతో కీలక సమావేశం నిర్వహిస్తారు. ప్రధానంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై ఇందులో సమీక్ష చేపడతారు. ఇప్పటికే ఐప్యాక్ ప్రతినిధులు దీనికి సంబంధించిన డేటా సిద్ధం చేశారు. ఎవరెవరు గడప గడపను ఎలా పూర్తి చేశారు, ఎవరెవరికి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి. ప్రతి ఒక్కరినీ పలకరించిన ఎమ్మెల్యే ఎవరు..? పైపైనే కార్యక్రమం చేపట్టినవారెవరు..? అనే లిస్ట్ అంతా ఐప్యాక్ దగ్గర ఉంది. ఆ నివేదిక చూసి ఎమ్మెల్యేల పనితీరుని సీఎం జగన్ ఓ అంచనాకు వస్తారు. మరోవైపు పార్టీ ఇన్ చార్జ్‌లు, రీజనల్ కోఆర్డినేటర్ల పనితీరుపై కూడా ఆయన సమీక్ష జరుపుతారని తెలుస్తోంది. డప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ముగించేసి, కొత్త కార్యక్రమాన్ని జగన్ ప్రకటించే అవకాశం కూడా ఉంది. రాబోయే ఎన్నికల కోసం పార్టీ తరపున చేపట్టబోయే కొత్త కార్యక్రమంపై జగన్ వచ్చాక క్లారిటీ వస్తుందని అంటున్నారు. ఆ కార్యక్రమంతోపాటు ఎన్నికల టార్గెట్‌గా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను కూడా అసెంబ్లీలో వివరించే అవకాశాలున్నాయి. వారం రోజులపాటు అసెంబ్లీ జరపాలని ప్రాథమికంగా నిర్ణయించినా, త్వరలో అధికారిక షెడ్యూల్ వెలువడు తుంది. ఎన్నికల టైమ్ దగ్గరపడుతున్న ఈ సమయంలో అసెంబ్లీ సమావేశాలను టీడీపీ ఎలా ఉపయోగించుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. టీడీపీ ఈ సమావేశాలను పూర్తి స్థాయిలో ఉపయోగించుకుని, ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపుతుందా, లేక సభలో రభస మొదలు పెట్టి సస్పెన్షన్ వేటుతో ఎమ్మెల్యేలు బయటకొచ్చేస్తారా అనేది తేలాల్సి ఉంది. చంద్రబాబు సభకు హాజరుకారు, ఆయన లేకుండా సభలో టీడీపీ మరోసారి ఎలా వ్యవహరిస్తుందనేది చూడాలి.

# భారత్ పర్యటన నాకు ప్రత్యేకం



- ప్రత్యేక విమానంలో చేరుకున్న రుషి సునాక్
- ఘనంగా స్వాగతం పలికిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8 : భారత పర్యటన తనకు చాలా ప్రత్యేకమని భారత మూలాలున్న బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అన్నారు. ఢిల్లీలో జరగబోతున్న జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశం కోసం తన భార్య అక్షతా మూర్తితో కలిసి రిషి సునాక్ భారత్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో శుక్రవారం ఢిల్లీలో దిగారు. ఆయనకు కేంద్ర మంత్రి అశ్వినీ చౌబే స్వాగతం పలికా రు. భారత్‌కు వచ్చే ముందు బ్రిటన్‌లో మీడియాతో సునాక్ మాట్లాడుతూ.. భారత్‌కు వెళ్లడం తనకు చాలా ప్రత్యేకమని చెప్పారు. 'జీ20 లీడర్స్ సమ్మిట్ కోసం ఢిల్లీ పర్యటన నాకు చాలా ప్రత్యేకమైనది. నన్ను భారతదేశపు అల్లుడిగా పేర్కొం టున్నారు. ఆప్యాయతతోనే నన్ను అలా పిలుస్తున్నారని నేను ఆశిస్తున్నాను' అంటూ చెప్పుకొచ్చారు. కాగా, రిషి భార్య అక్షతా మూర్తి.. ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణమూర్తి, సుధామూర్తి కుమార్తె అన్న విషయం తెలిసిందే. దీంతో రిషిని అందరూ 'భారత అల్లుడు' అంటూ సంబోధిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఈ విధంగా స్పందించారు. మరోవైపు బ్రిటన్ ప్రధాని హోదాలో రిషి తొలిసారి ఇండియాలో అడుగు పెట్టారు. రిషికి ఢిల్లీలోని షాంగ్రిలా హోటల్‌లో బస ఏర్పాట్లు చేశారు. జీ20 సమావేశాల సందర్భంగా ప్రధాని మోదీతో రిషి సునాక్ సమావేశం కానున్నారు. ఇకపోతే దేశ రాజధాని నగరం ఢిల్లీలో జీ20 సందడి నెలకొంది. భారత్ అధ్యక్షత వహిస్తున్న ఈ సమావేశం ఢిల్లీలోని భారత మండపంలో 9,10 తేదీల్లో జరగను న్న విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సహా పలు దేశాల అధ్యక్షులు, ప్రధానులు స్వయంగా హాజరుకాబోతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలువురు ఢిల్లీ చేరుకున్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా కూడా ఢిల్లీలో ల్యాండ్ అయ్యారు. అతిథుల రాకతో రాజధాని నగరం సందడిగా మారింది.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం



కాణిపాకం, సెప్టెంబర్ 8, మనం న్యూస్: శ్రీ స్వామివారి దేవసానం ఆస్థాన మండపం నందు శుక్రవారం శ్రావణ శుక్రవారం సందర్భంగా వైభవంగా శ్రావణ వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం జరిగింది, స్వామివారి ఉత్సవ మూర్తులను ప్రధాన ఆలయం నుండి ఆస్థానమండపమునకు తీసుకొచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళా భక్తులచే సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించి జరిగింది, గాజులు పసుపు కుంకుమను అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి గారు, మరియు ఈవో వెంకటేశు గారు, ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి, సూపరింటెంట్ రంగస్వామి, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీలేరు మండలనూర్ భాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పాలగిరిరెడ్డి అజీజ్



పీలేరు, సెప్టెంబర్ 8, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా నూర్ భాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం జిల్లాఅధ్యక్షులుగా పాలగిరి మౌలా పీలేరు మండల అధ్యక్షులుగా పాలగిరి రెడ్డి అజీజ్ నియమితులు కావడంతో వీరి ఇరువురిని గురువారం రాయచోటిలో రాయచోటి మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్ రాయచోటి నియోజకవర్గ నూర్ భాషా దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం అధ్యక్షులువెండికట్ల అజ్మతుల్లా ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పాలగిరి మౌలా మాట్లాడుతూ రాజకీయాల్లో కులమతాలకు అతీతంగా అందరూ పైకి రావాలని అందరి కులాల సమస్యలను ఎవరో ఒకరు ముందుండి పరిష్కరించే విధంగా కృషి చేయాలి అని చెప్పారు అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజ్ రెహమాన్ మాట్లాడుతూ నూర్ భాషా దూదేకుల సోదరులకి ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. పీలేరు కి చెందిన సోదరుడు అజీజ్ మండల అధ్యక్షులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు అనంతరం పీలేరు మండల నూర్ భాషా దూదేకుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన పాలగిరి రెడ్డి అజీజ్ మాట్లాడుతూనూరు భాషా సోదరుల సమస్యలు పరిష్కరించడంలో శక్తి వంచన లేకుండా పనిచేస్తానని నాకు ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## ఏపీలో హత్యా రాజకీయాలు

- విష సంస్కృతిని పెంచి పోషిస్తున్న సీఎం జగన్
- టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆరోపణ



తిరుపతి, సెప్టెంబర్ 8, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో హత్య రాజకీయాలు అధికమయ్యాయని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆరోపించారు. ఏ.పిలో టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడులు పెరిగిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా సీఎం జగన్ సొంత జిల్లా, జగన్ ఇలాకా అయిన పులివెందులలోటీడీపీ కార్యకర్త పరమేశ్వర్ రెడ్డిని ప్రత్యర్థులు పాశవికంగా హతమార్చడం పై ఆయన స్పందించారు. జగన్ పాలనలో హత్య రాజకీయాలు మొదలయ్యాయని, రాష్ట్రంలో ఫ్యాక్షనిస్టు పాలన నడుస్తోందని తాము ఎప్పటి నుంచో చెబుతున్నామని, అదేంటో ఈ ఘటన ద్వారా మరోసారి రుజువైందని ఆయన అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని తమ అధినేత, చంద్రబాబు ఎన్నోసార్లు ఆవేదన వ్యక్తం చేశారనీ గుర్తు చేశారు. అయినా సరే, ప్రభుత్వం, పోలీసుల తీరు ఏమాత్రం మారలేదు. ఈ క్రమంలోనే దిద్దేకుంట నుంచి సింహాద్రిపురం వెళ్తున్న తెలుగుదేశం కార్యకర్త పరమేశ్వర్ రెడ్డిపై కత్తులతో దాడిచేసిన దుండగులు ఆయనను దారుణంగా నరికి హత్య చేయడం..,జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు అద్దం పడుతుందని నరసింహ యాదవ్ విమర్శించారు. ఏదేమైనా పరమేశ్వర్ రెడ్డి హత్యకు గల కారణాలను జగన్ సర్కార్ వెలుగులోకి తెచ్చి నిజా నిజాలను నిగ్గు తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## 12న శ్రీవారి ఆలయంలో బ్రేక్ దర్శనాలు రద్దు

- 11న సిఫార్సు లేఖలు స్వీకరించబడవు

తిరుమల,సెప్టెంబర్ 8, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబరు 12వ తేదీన మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 12న బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ కారణంగా సెప్టెంబరు 11న సోమవారం సిఫారసు లేఖలు స్వీకరిం చబడవు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని కోరడమైనది.

# ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం మండల స్థాయి కార్యక్రమం

- అర్జీలకు తగిన విధంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలి...
- నాణ్యత తో అర్జీలనుపరిష్కరించాలి..
- జిల్లా ఇంఛార్జి కలెక్టర్





ఐరాల, సెప్టెంబర్ 8, మనం న్యూస్: రాష్ట్రప్రభుత్వఆదేశాల మేరకు జగనన్నకు చెబుదాం కార్య క్రమంలో భాగంగా అర్జీలపరిష్కారానికి మండల స్థాయిలోనే పరిష్కారంచూపేందుకు చేపట్టిన మండల స్థాయి జగనన్న కు చెబుదాంకార్యక్రమం నకు జిల్లా లో శుక్రవారం పూతల పట్టు నియోజక వర్గం ఐరాల మండలం నుండి శ్రీకారం చుట్టారు. జిల్లా ఇంఛార్జి కలెక్టర్ పి. శ్రీనివాసులు, పూతల పట్టు శాసన సభ్యులు ఎం. ఎస్. బాబుతో కలసి వివిధ సమస్యలపరిష్కారం నిమిత్తం వచ్చిన అర్జీదారుల సమస్యలను సావధానంగా విని సంబంధింత అధి కారులతో సమస్య పరిష్కరించకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసు కుంటూ



పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను సూచించారు. ఈసందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ. స్పందనకార్యక్రమాన్ని మరింత మెరుగు పరిచి జగనన్నకు చెబుదాం కార్య క్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందనన్నారు. జగనన్నకు చెబుదాంకార్యక్రమంలో భాగంగా అందిన అర్జీలను పూర్తి నాణ్యత తో పరిష్కరించాలనన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా స్థాయిలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తున్నదని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతివారం లోబుధ,శుక్రవారాలలో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమనిర్వహణద్వారాసమస్యలను మండల స్థాయి లోనేపరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. నేడు పూతలపట్టు నియోజక వర్గం ఐరాల మండల కేంద్రం లో మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం ను ప్రారంభించడంజరిగిందనన్నారు. అర్జీదారుల సమస్యల ను క్షేత్రస్థాయి లోపరిశీలించి నాణ్యత తో నిర్ణీత గడువు లోపల పరిష్కరించాలన్నారు. 100% ప్రభుత్వ నియమ నిబంధన లను పాటిస్తూ సమస్యలను పరిష్కరించాలన్నారు.సమస్య పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను కూడాఅర్జీదారునికి సవివరంగా వివరించాలనన్నారు.ఈ మాసంతపు లోపు ఏడు మండలాలలో మండల స్థాయి లో జగనన్నకు చెబుదాంకార్యక్రమ నిర్వహణ జరగ నున్నట్లు ఇన్చార్జి కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ఆలోచన తో రెవిన్యూ సమస్యలనునియోజక వర్గ స్థాయిలో పరిష్కారానికి రెవెన్యూసదస్సులనునిర్వహించాలని అనుకుని దాన్ని కార్యరూపం దాల్చి కుప్పం, పూతలపట్టు నియోజక వర్గస్థాయితో రెవెన్యూసదస్సులను నిర్వహించడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డిఆర్డిఏ,డ్వామా,మెప్మా పీడీలు తులసి, గంగా భవాని, రాధమ్మ,వ్యవసాయ అనుబంధ శాఖ ల అధికారులు మురళీ కృష్ణ, మధుసూదన్ రెడ్డి, ఆర్ బి ఎస్ఈ ఉమామహేశ్వర రెడ్డి,డి ఎం అండ్ హెచ్ ఓ డా. ప్రభావతి,సోషల్ వెల్ఫేర్ డిడి రాజ్య లక్ష్మీ,డిపిఓ లక్ష్మీ, డిటిసి నిరంజన్ రెడ్డి,డి ఈ ఓ విజయేంద్ర రావ్, డి ఎల్ డి ఓ రవి కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, చిత్తూరు ఆర్డిఓ రేణుకా, తహసీల్దార్ సుశీల, ఎంపిడీఓ నాగరాజు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు..



## లబ్ధిదారులకు బ్యాంకర్లు విరివిగా రుణ సౌకర్యం కల్పించండి

- జిల్లా సర్వతోముఖాభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి
- జిల్లా ఇన్చార్జి కలెక్టర్




చిత్తూరు, సెప్టెంబర్ 8, మనం న్యూస్ : ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు ఉదారంగా ఋణ సౌకర్యం కల్పించి జిల్లా సర్వ తో ముఖాభివృద్ధికి బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్లోని సమావేశపు మందిరంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు జిల్లాలోని సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో అర్హులకు రుణాలను అందించాలని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ శాఖలు, గృహ నిర్మాణ శాఖలకు అందించే రుణాలకు సంబంధించి లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలన్నారు. వ్యవసాయ రుణాలు పొందే ప్రతి ఒక్కరు వైయస్సార్ ఫ్రీ క్రాఫ్ ఇన్సూరెన్స్లో భాగస్వామ్యం చేయాలనన్నారు. జిల్లాలోని కౌలు రైతులకు రుణాలు ఇచ్చేలా చూడాలని అన్నారు. రైతు భరోసా కేంద్రా లలో అవగాహన సదస్సులు నిర్వహించి బ్యాంకు యొక్క కార్యకలాపాలు క్షేత్ర స్థాయిలో తెలిసేలాచూడాలనన్నారు. చిత్తూరు జిల్లాలో ప్రధానంగా పాడి పరిశ్రమ మీద ఆధారపడి ఉందని, పాడి రైతులకు రుణాలు విరివిగా ఇచ్చి పాడి పరిశ్రమ అభివృద్ధికి దోహదపడాలన్నారు.డి ఆర్ డి ఏ, మెప్మా ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంక్ లింకేజీ రుణాలను నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెప్మా ద్వారా పి ఎం స్వనిధి క్రింద 5703 దరఖాస్తులను బ్యాంకులకు పంపడం జరిగిందని, వీటి పై దృష్టి సారించాలని తెలిపారు. 7వ విడత జగనన్న తోడులో భాగంగా డి ఆర్ డి ఏ, మెప్మా ద్వారా గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాల నుండి 19,036 దరఖాస్తులు బ్యాంకులకు పంపడం జరిగిందని, త్వరితగతిన లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయాలని కోరారు. చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో టిడ్కో గృహాలకు సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యాలను అందుకోగలిగామని తెలిపారు. జగనన్న బడుగు వికాసం కార్యక్రమము కింద ఎస్సీ ఎస్టీ లలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మరింతగా ప్రోత్సహించాలని అన్నారు. పారిశ్రామిక ప్రగతిలో భాగంగా పిఎంఈజిపి క్రింద రూ.7.60 కోట్లు మార్జిన్ మనీతో 166 ప్రాజెక్టు లకు సంబంధించి దరఖాస్తులు బ్యాంకులకు పంపగా రూ. 2.43 కోట్ల విలువతో 56 ప్రాజెక్టు లు మంజూరు కావడం జరిగిందని, ఇందులో 49 ప్రాజెక్టు లకు సంబంధించి రూ.2.14 కోట్లు మార్జిన్ మనీ క్లెయిమ్ చేయడం జరిగిందని తెలిపారు. 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా ఉండాలని రిజర్వ్ బ్యాంకు ప్రతిపాదనను అమలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్తో పాటు ఎల్డీఎం హరీష్, నాబార్డ్ ప్రతినిధులు ప్రవీణ్, సునీల్, జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, సిరికల్చర్ అధికారిని శోభారాణి, డిఆర్డిఏ, మెప్మా పీడీ లు తులస,రాధమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాజ్యలక్ష్మి, ఈడి బీసీ కార్పొరేషన్ రబ్బానీ భాష, జిఎం డిఐసి రాధాకృష్ణ, లతో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసిపి, టిడిపి పార్టీల విమర్శల మధ్యలో పవన్ కళ్యాణ్ను లాగొద్దు

- జనసేన పార్టీ కలప రవి



పీలేరు, సెప్టెంబర్ 8, మనం న్యూస్ : టిడిపి మీద వైసిపి ప్రభుత్వ మంత్రులు ప్రజాప్రతినిధులు కాపు సంక్షేమ అధ్యక్షులు చేస్తున్న విమర్శలు ప్రజా సమస్యల పరిష్కరించడంలో పోటీ పడాలే కానీ టిడిపి చేస్తున్న పనులకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలకు ప్రజలు సమాధానం చెప్తారే కానీ మధ్యలో పవన్ కళ్యాణ్ నిమర్శించడం తగదని ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కలప రవి అన్నారుటిడిపి ప్రభుత్వంలో ఆక్రమాలు జరిగాయని ప్రజాధనం దుర్వినియోగం చేశారని అంటున్న వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండి విచారణ జరిపి అరెస్టు చేయడం పోయి మధ్యలో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ను లాగడం ఎంతవరకు సమంజసం అని ఈ మధ్య కాలంలో వైసిపి పార్టీ వారు పవన్ కళ్యాణ్ ని విమర్శించడం పనిగా పెట్టుకున్నారని కాపు కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అవినీతి గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడలేదని అడపశేషు బాబు మాట్లాడాడు అయ్యా వైసీపీ నాయకులు మీరు అధికారంలో ఉండారు మీకు దమ్ము ధైర్యం ఉంటే చంద్రబాబు చేసిన అవినీతిని నిరూపించి జైలుకు పంపండి అంతేకానీ పదేపదే అవినీతి జరిగింది పవన్ కళ్యాణ్ మాట్లాడలేదే అనే మాటలు పక్కన పెట్టండిఅనవసరంగా పవన్ కళ్యాణ్ పైన విమర్శలు మానుకోండి చంద్రబాబు అవినీతిపరుడని పదేపదే మాట్లాడుతారు అరెస్టు చేసింది లేదు. చంద్రబాబుకు కూడా జగన్మోహన్ రెడ్డి అవినీతి గురించి పదే పదే చెబుతాడు కానీ అతని అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డిని అరెస్ట్ చేయడు. రెండు పార్టీల అవినీతి కథలు రాజకీయం ఓన్లీ పేపర్లో టీవీలో మాత్రమే ఒకరి పైన ఒకరు విమర్శలు చేసుకుంటారని ఈ విషయం ప్రజలందరూ గమనిస్తున్నారు. ఇకనైనా మీ బుద్ధి మార్చుకొని పవన్ కళ్యాణ్ పైన పడి ఏడవడం మానేయండి అని కలపరవి రెండు పార్టీల మీద నిప్పులు చెరిగాడు. ఇకమీదట అనవసరంగా పవన్ కళ్యాణ్ పైన మాట్లాడటం మానుకోవాలని వైసీపీ నాయకులకు తెలియజేస్తున్నాం అయ్యా కాపు కార్పొరేషన్ చైర్మన్ నువ్వు ఇప్పటి వరకు కాపులకు ఏం చేశావు అని మీ జగన్మోహన్ రెడ్డిని నిజాన్ని నిలదీసి అడుగు అంతేకానీ ఊరికే కాపుల పైన ప్రేమ ఉన్నట్టు కాపులకు వరగపెట్టినట్టు నటించడం కాదు కాపులకు ఇంతవరకు ఏం చేశారనేది ఒక శ్వేత పత్రం విడుదల చెయ్ అప్పుడు నువ్వు మాట్లాడితే మేము వింటాం కాపు చైర్మన్ పదవిని కాపాడుకోవడం కోసం సీఎం దగ్గర మెప్పు పొందాలని పవన్ కళ్యాణ్ పైన పడి అనవసరంగా మాట్లాడి అబాస పాలు కాకు అని ఘాటుగా విమర్శించాడు.

## శ్రీ కృష్ణుడు ఊరేగింపు



బంగారుపాలెం, సెప్టెంబర్ 8, మనం న్యూస్ : బంగారుపాలెం మండలంలోని దళితవాడ గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీలో గత శుక్రవారం రాత్రిమూడు రోజులుగా శ్రీకృష్ణ అష్టమి వేడుకల్లో భాగముగా ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు.త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యం న బంగారుపాళ్యం హరిజనవాడ గ్రామం లో శ్రీ కృష్ణ భగవానుడి ఊరేగింపు కార్యక్రమం దిగ్విజయం గా జరిగింది. (ఊరు ఎరిగింపు)కృష్ణం వందే జగద్గురుమ్త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంన బుధవారం శ్రీ కృష్ణుడి ప్రతిమ ను హరిజన వాడ సెంటర్ లో కొలువు తీర్చి పూజలు చేసి 3 వరోజు అనగా ఈ రోజు శుక్రవారం శ్రీ కృష్ణ స్వామి ఊరేగింపు కార్య క్రమం మధ్యహ్నం 2 గం ల నుండి సాయంత్రం 5 వరకు జరిగింది.హరిజన వాడ గ్రామ పెద్ద వాసు గారు, రిటైర్డ్ టీచర్ రామచంద్ర గారు, పార్థ సారథి, నవీన్ కుమార్ పల్లకీ సేవ లో పాల్గొన్నారు..గ్రామస్థులు అధిక సంఖ్య లో విచ్చేసి దైవ దర్శనం చేసుకునీ ఊరు ఎరిగింపు లో పాల్గొన్నారు.ఊరేగింపు ముఖ్య ఉద్దేశ్యం:- దేవుడే మనిషి గా అవతరించి మనిషి.గా జన్మిస్తే ఆయనను భగవంతుడు అని అంటాము. అలాంటి భగవంతుడే శ్రీ కృష్ణుడు ఆయనను మాత్రమే అందరూ దైవంగా గుర్తించాలి అని., ఊరి లోని వారందరికీ ఎరుక పరచుటకు ఈ ఊరు ఎరిగింపు (ఊరేగింపు) కార్యక్రమం చేస్తున్నాము అని ప్రబోధ సేవా సమితి సభ్యుల ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక - బంగారుపాళ్యం హరిజన వాడ కమిటీ అధ్యక్షులు, సభ్యులు వినీష్ కుమార్ గారు, డి. బాలాజీ గారు, ధనుంజయ, మునిరత్నం, వాణీశ్రీ ,రేణుకాదేవి, రెడ్డెమ్మ, లత, హేమంత్, భానుమతి, దేవరజులు, రేఖ కళ్యాణి, ఉదయ్ , భక్తులు, తదితరులు మొత్తం 120 మంది పాల్గొన్నారు..త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి -ఇందూ జ్ఞాన వేదిక బంగారుపాళ్యం హరిజనవాడ శాఖ అధ్యక్షులు, ఉత్సవ నిర్వాహకులు వినీస్ బాలాజీ. ధనంజయరావు. లత పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నాటు సారా ఊటను ధ్వంసం చేసిన ఆర్సి పురం పోలీసులు



రామచంద్రాపురం, సెప్టెంబర్ 8, మనం న్యూస్: అనుపల్లి పంచాయతీ ఉప్పలి వంక అటవీ ప్రాంతంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు నాటు సారా ఊటను ఆర్ సి పు రం పోలీసులు ధ్వంసం చేశారు. చంద్రగిరి సీఐ,రాజశేఖర్, ఎ స్సై గిరిబాబులకు అందిన రహస్య సమాచారం మేరకు ఆర్ సిపురం స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మదన్ మోహన్ ముజీబ్ రెహ్మాన్. కానిస్టేబుల్ ధనంజయలు నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించారు, స్థావరాల వద్ద నాటు సారా తయారీదారులు ఎవరూ లేకపోవడంతో రెండు ప్లాస్టిక్ డ్రమ్ముల్లో ఉండిన 300 లీటర్ల నాటు సారా ఊటను నేలపా లు చేసినట్లు ఆయన తెలిపారు. నాటు సారా తయారీకి ఉపయోగించే మట్టి కుండను. మట్టి పొయ్యలను ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు. నాటు సారా తయారీ విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## కుప్పం నియోజకవర్గంను వైఎస్సార్ పార్టీ కూడా అభివృద్ధి చేసింది

- ఎమ్మెల్సీ భరత్



కుప్పం, సెప్టెంబర్ 8, మనం న్యూస్ : కుప్పం పట్టణం లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో శుక్రవారం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ భరత్ మాట్లాడు తూ గత 35 సంవత్సరాలుగా కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులుగా, 14 సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నికైన చంద్రబాబు నాయుడు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతవరకు సహకరించారని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీని ఓటు వేస్తే వృధా అవుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం గత నాలుగేళ్లలో అభివృద్ధి చేసింది ఏంటో మీకు తెలియట్లేదా అని ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు. మేము అభివృద్ధి ఏం చేశామో తెలియకపోతే మీకు ఉచితంగా అద్దాలు ఇస్తాం కావాలంటే చూడండి అన్నారు. నియోజవర్గంలో ప్రభుత్వ కళాశాలలు ఎందుకు కట్టలేదు అని ఆయన ప్రశ్నించారు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పట్టణంలోని ఉర్దూ పాఠశాలలో విచ్చేసినప్పుడు అక్కడ విద్యార్థులు 25 సంవత్సరాలుగా ఉర్దూ జూనియర్ కాలేజ్ కుప్పంలో కావాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎవరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు అన్నారు. మీరు ఎందుకు ఉర్దూ జూనియర్ కాలేజ్ కట్టలేదో టిడిపి నాయకులు సమాధానం చెప్పాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు త్వరలోనే ఉన్నాయి కాబట్టి ఇటీవలే కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంజీవిని ఆసుపత్రితో పాటు ఆరోగ్య రథంతో ప్రజల ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్న నాయకులు కరోనా సమయంలో కుప్పం ప్రజలు కనపడలేదా అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు

# బెదిరింపులు, దౌర్జన్యాలు, అవినీతి,అక్రమాలు,అక్రమ కేసులు

- వ్యవస్థలను అడ్డం పెట్టుకుని 20 రోజుల్లో 30వేల దొంగ ఓట్లు నమోదుకు శ్రీకారం
- సంక్షేమం, అభివృద్ధి రెండు చంద్రబాబుతోనే సాధ్యం
- 37వ రోజు మీ ఇంటి వద్దకు.. మీ పులివర్తి నాని కార్యక్రమంలో పులివర్తి నాని



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 8, మనం న్యూస్: రాష్ట్రంలో అధికార పార్టీ నేతల బెదిరింపులు,దౌర్జన్యాలు, అవినీతి,అక్రమాలు, అక్రమ కేసులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని అన్నారు. శుక్రవారం తిరుపతి రూరల్ మండ లం, పుదిపట్ల పంచాయితీలో ఆయన మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని 37వ రోజు కార్యక్రమాన్ని కొనసాగించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అడుగడుగునా ప్రజలు పులివ ర్తి నానికి బ్రహ్మరథం పట్టారు. పులివర్తి నాని సమస్యలు సేకరిస్తూ భరో సాకల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.పాలనలో వ్యవస్థలను అడ్డం పెట్టుకొని టీడీపీ ఓటు బ్యాంకును దెబ్బ తీసే విధంగా పార్టీ సానుభూతి పరుల ఓట్లను అనైతికంగా తొలగిస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించి మళ్లీ ఓటు హక్కు కోసం నమోదు చేస్తుంటే వలంటీర్లను అడ్డుపెట్టుకుని తొలగిస్తున్నారన్నారు. ఎన్నికల కమిషన్ సూచనల



మేరకు పనిచేయాల్సిన అధికారులు ఎమ్మెల్యే చెవిరెడ్డి చెప్పిందే చట్టంగా వ్యవహరిస్తున్నారు. ఆగ ష్టు నెల 15వ తేదీ నుంచి ఫాం 6 ద్వారా సెప్టెంబర్ 6వ తేదీ వరకు 28,791 దొంగ ఓట్లు నమోదుకు శ్రీకారం చుట్టారు. కేవలం 20 రోజుల్లో 30వేల దొంగ ఓట్లను ప్రభుత్వ కార్యాలయాల వేదికగా చేర్చారు. ఇన్ని రోజులు జీరో నెంబర్లు, మరణించిన ఓటర్లను గుర్తించి తొలగించకుండా బీఎల్వోలను వెరిఫికేషన్ చేయనివ్వకుండా మెడికల్ క్యాంపు పేరుతో ఆ ధార్ కార్డులు సేకరించి బహిరంగంగా దొంగ ఓట్లకు తలుపులు తెరిచా రు. కొంతమంది తహసీల్దార్లు, వీఆర్వోల సహకారంతో దొంగ ఓట్లు చే ర్చేందుకు ప్రత్యేక టీం ఏర్పాటు చేసుకున్నారు. రిటైర్డ్ అధికారుల సహ కారంతో దొంగ ఓట్లు యధేచ్ఛగా చేరుస్తున్నారు. ఎమ్మెల్యే పీఏ భాస్కర్ నాయుడు, రూరల్ తహసీల్దారు టీడీపీకి అత్యధికంగా పోలయ్యే బూత్లో ఓట్లను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల కమిషన్కు కొన్ని ఆధారాలతో ఫిర్యాదు చేశాం.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సంక్షేమం, అభివృద్ధి రెండు సాధ్యమని పులివర్తి నాని పేర్కొన్నారు. గడి చిన నాలుగేళ్లలో జగన్ సర్కార్ ఎనిమిది సార్లు కరెంటు బిల్లులు పెంచా రని, వాటితోపాటు ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచారని, ఏటా ఇంటి పన్ను లు పెంచడంతోపాటు చెత్తపై పన్ను విధించిన చెత్త సీఎం జగన్మోహన్రెడ్డి అని ధ్వజమెత్తారు. వైసీపీ పాలనలో సామాన్యులు సంతోషంగా బతికే పరిస్థితి లేదన్నారు. దౌర్జన్య పాలన సాగిస్తున్న నేతలను ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, భయపెట్టడం పరిపాటిగా మారిందన్నారు. ప్రజలు వైసీపీకి బు ద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన ఉంటుందని తెలిపారు. టీడీపీ మేనిఫెస్టోను వివరించడంతోపాటు వైసీపీ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ఎన్నికలలో హామీలు నెరవేర్చకుండా జగన్ ప్రజలను, యువతను, రైతులనుమోసం చేశారన్నారు. ఇలాంటి సైకో పా లనకు చరమగీతం పాడే రోజులు త్వరలోనే వస్తున్నాయన్నారు.మేనిఫెస్టో ద్వారా ఒక్కో కుటుంబానికి ఏటా రూ.1.22 లక్షలు ఆర్థికసాయం అందు తుందని అంతేకాదు అదనంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలుగుతుందని చెప్పారు.రాష్ట్ర సంపద పెంచాలన్న, పే దలకు పంచాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కరవయ్యాయని విమర్శించారు.ఎన్ని కుట్రలు చేసినా ఈసారి చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని పులివర్తి నాని స్పష్టం చేశారు.

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి గడపగడపలో ఆత్మీయ పలకరింపు

- హారతులు, పూలతో ఘన స్వాగతం పలికిన మహిళలు
- హరిపురం కాలనీలో తన తల్లి చెవిరెడ్డి లక్ష్మీతో కలసి పర్యటన



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 8, మనం న్యూస్: చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి హరిపురం కాలనీ వాసుల నుంచి ఆత్మీయ పలకరింపు లభించింది. తన తల్లి చెవిరెడ్డి లక్ష్మి చేపట్టిన గడపగడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొని గడప గడపకు వెళ్లారు. పేరూరు పంచాయతీ హరిపురం కాలనీలో శుక్రవారం గడప గడపకు వెళ్లిన చెవిరెడ్డి లక్ష్మి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలకు కర్పూర హారతులు పట్టి సాదర స్వాగతం పలికారు. గత నాలుగున్నరేళ్ల కాలంలో జగనన్న ప్రభుత్వం చేసిన మంచితో పాటు స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో తన బిడ్డ మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆదరించాలని చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. అడగకుండానే అన్నీ ఇస్తున్న చెవిరెడ్డి వంటి నాయకుడు తమకు దొరకడం అదృష్టమని, వచ్చే ఎన్నికల్లో తప్పకుండా మోహిత్ రెడ్డిని గెలిపిస్తామని మాట ఇచ్చారు. అంతేకాకుండా తన ఇంటి గుమ్మం ముందుకు వచ్చిన మోహిత్ రెడ్డి తలపై పూలు అక్షితలు వేసిన పలువురు మహిళలు నిండు మనస్సుతో విజయోస్తు అంటూ ఆశీర్వచనం అందించారు. స్థానికంగా వెలసియున్న గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గడప గడపకు వెళ్లి సంక్షేమంను వివరిస్తూ సమస్యలను అడగి తెలుసుకున్నారు. కలసి వచ్చిన పార్టీ నేతలు..చెవిరెడ్డి లక్ష్మి పేరూరు పంచాయతీలో చేపట్టిన గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమంకు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు అందరూ కలసికట్టుగా హాజరు కావడంతో కొంత ఊపు తెప్పించింది. ప్రతి ఇంటికి వెళ్లిన చెవిరెడ్డి లక్ష్మి కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకున్న తర్వాత తన బిడ్డ మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేయడం, గత ఎన్నికల్లో తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించిన తర్వాత ఆయన చేసిన మంచి పనులను వివరిస్తూ ఆత్మీయతను పంచుకోవడం పట్ల స్థానికంగా మహిళలు, వృద్ధుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, హరిపురం కాలనీ వాసులతో పాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెండు కేసుల్లో 33 ఎర్రచందనం దుంగలు

- 2 కార్లు స్వాధీనం, ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు



తిరుపతి క్రైమ్,సెప్టెంబర్ 8, మనం న్యూస్: రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేయగా, 33ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ చెంచుబాబు అధ్వర్యంలో రిజర్వు పోలీసు ఇనస్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన రెండు టీమ్ లు గురువారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టాయి. ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ తిరుమల చేరి, డౌన్ ఘాట్ రోడ్డులో తిరుపతి వైపు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుని వస్తుండగా, శుక్రవారం ఉదయం తిరుపతి రూరల్ మండలం, టీఎన్ పాళ్యం సెక్షన్ వద్ద అలిపిరి ఫారెస్టు బీట్ పరిధిలో ఒక వాహనం నిలుపబడి ఉంది అందులో దుంగలు ఎక్కిస్తుండగా, వారిని చుట్టుముట్టారు. వారిలో అన్నమయ్య జిల్లా కెవీ మండలంకు చెందిన ఎస్.ఫయాజ్ (23)ను పట్టుకోగలిగారు. మిగిలిన వారు చీకట్లో తప్పించుకున్నారు. అక్కడ ఇండిగో మాంజా కారు, 33ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. మరో సంఘటనలో ఆర్ఎస్ఐలు వినోద్ కుమార్, కే.సురేష్ బాబు రంగంపేట చేరి, అక్కడ నుంచి మంగళంపేట వైపు తనిఖీలు చేసుకుని వెళుతుండగా, శుక్రవారం ఉదయం పనబాకం రేంజి, చంద్రగిరి సెక్షన్ భీమవరం ఫారెస్టు బీటు పరిధిలో కాలిబాట వద్దకు చేరుకోగా, అక్కడ మహీంద్ర స్కార్పియో నిలబడి ఉంది. కారులోని వ్యక్తులను విచారించగా, పొంతన లేని సమాధానాలు చెప్పారు. దీంతో అనుమానం వచ్చి కారులో తనిఖీ చేయగా అందులో రెండు పిడిలేని గొడ్డళ్లు కనిపించాయి. కారులోని వారిని తమిళనాడు తిరుపత్తూరు జిల్లా అంబూరు తాలూకాకు చెందిన రామరాజ్ నటరాజన్ (35), వానియంబాడి తాలూకాకు చెందిన మోహన్ వేల్ (24)లుగా గుర్తించి అరెస్టు చేశారు. విచారణలో వారు ఎర్రచందనం దుంగల కోసం వచ్చినట్లు అంగీకరించారు. ఈ రెండు కేసులను టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్లో నమదు చేశారు. ఎస్ఐలు మోహన్ నాయక్, రఫీలు విచారిస్తున్నారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న సిబ్బందిని కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ అభినందించారు.

## గరిగిచిన్నెపల్లిలో మహాశక్తి కార్యక్రమం



కుప్పం, సెప్టెంబర్ 8, మనం న్యూస్: కుప్పం మండలంసంబంధించి గరిగచిన్నేపల్లిలో జరిగిన మహాశక్తి కార్యక్రమంలో వైసిపి నుండి వీరమణి, ము రుగన్ తెదేపాలోకి చేరారు, వారు మాటాడుతూ వైసీపిలో ఏ అ భివృద్ధి గ్రామాల్లో జరగడంలేదని, పైగా ఒకరుఇద్దరు నాయకులకు,తప్ప కార్యకర్తలను పట్టించుకునే నాధుడే లేదని, ఈ ప్రభుత్వంలో ఎక్కడ చూసి న అవినీతి, దౌర్జన్యాలు, బెదిరింపులు, తప్పుడుకేసులు తప్పాచేసిందిఏ మిలేదని వాపోయారు. మండల పార్టీ అధ్యక్షులు ప్రేమకుమార్, వారికిపార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానిస్తూ... రాబోయేదితెదేపా ప్రభుత్వమే, మళ్లీ ముఖ్యమంత్రి గా నారాచంద్రబాబు నాయుడు వస్తారు గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధిని నూతనప్రణాళికలతో మరింత వేగంగా చేపటడమే గాకుండా,అన్ని వర్గాల అభ్యున్నతికి, వ్యక్తి గతంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి,ప్రతి కుటుంబ అభివృద్ధికి తెదేపా కట్టుబడి వుంటుంది. అనిచెబుతూ, వైసిపి పార్టీ, ప్రజల్లో ఎప్పుడో నమ్మకం కోల్పో యింది, రాబోయే ఎన్నికల్లో ఓటర్లు ను వేలకువేలు పెట్టి డబ్బుతో కొనాల ని వైసీపి చూస్తోంది, ఈ ఎన్నికలు కుప్పం ప్రజ లు ఆత్మాభిమానం నకు, వైసిపి గూండాల రాక్షస పాలనకుజరిగే సంగ్రామం అని, ఆ సంగ్రామంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశంపార్టీ విజయ ఢంకా మోగిస్తుందని, బావితరాలు భవిష్యత్తుకు, ఈ రాష్ట్ర అ భివృద్ధికి గ్రామాలకు, గ్రామాలు ఏకం కావాలని పిలుపును ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఏవి, రవి, కే యస్, సుబ్రహ్మణ్యం, వసంతమ్మ, రా జేశ్వరి, చంద్ర, శ్రీనివాసులు, పుల్లయ్య, దేవి, నర్సింహులు, మహిళలు కార్యకర్తలు, నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కారానికి గడప గడప కార్యక్రమం

- ఎమ్మెల్సీ భరత్



కుప్పం, సెప్టెంబర్ 8, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీకి సంబంధించి స్థానిక సమస్యల సత్వర పరిష్కారానికి గడప గడపకు కార్యక్రమం చేపట్టినట్టు ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మునిసిపాలిటీలో 16 వార్డులో ఇంటింటి కి వెళ్ళి పథకాల లబ్ధిపై ఆరాతీసి ప్రతి కుటుంబానికి జరిగిన మంచిని వివరించారు భరత్ వార్డు లలో పర్యటించి ప్రజలు సమస్యలను అడిగి తెలుసు కొన్నారు సంక్షేమ ప్రదాత జగనన్నఅని తెలిపారు జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారుఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సుదీర్, మునిసిపల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- సూపర్వైజర్ అనంతలక్ష్మి



చిన్నగొట్టిగల్లు, సెప్టెంబర్ 8, మనం న్యూస్ : పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంమని ఐసీడి ఎస్ సూపరవైజర్ అనంతలక్ష్మి అన్నారు.శుక్రవారం సూపర్ వైజర్ అనంతలక్ష్మి ఆధ్వర్యంలో టేక్ హోమ్ రేషన్ కార్యక్రమం లో భాగంగా పౌష్టిక ఆహార కార్యక్రమం ను యడంవారిపల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యడంవారిపల్లి అంగన్వాడీ కార్యకర్త నరసమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని బాలింతలు గర్భవతులు పిల్లలు సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉండాలన్నారు. ఎంతో మంది పౌష్టిక ఆహారం తీసుకోకుండా పోవడం వల్ల అనారోగ్యం పాలై అర్ధాంతరంగా తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆయన తన ఆవేదన ను వ్యక్తం చేశారు.సంపూర్ణ ఆరోగ్యం వ్యక్తికి ఆయుష్షను పెంచుతుందన్నారు.గర్భిణీ స్త్రీలు వైద్య పరీక్షలు తనిసరిగా చేయించుకోవాలన్నారు ఎంతోమంది గర్భవతులు రక్తహీనత బారిన పడి తన ప్రాణాలను అర్ధాంతరంగా పోగొట్టుకుంటున్నారని ఆమె తన విచారణ వ్యక్తం చేశారు. తల్లి బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని ఆమె తెలిపారు. నేటి సమాజంలో ఎంతోమంది బాలింతలు తమ అందచందాలను కాపాడుకోవడానికి పుట్టిన బిడ్డకు పోత పాలు పట్టిస్తున్నారని ఇది అమ్మతనానికే సిగ్గుచేటు అన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు అర గంట లోపే తల్లి ముర్రపాలును పట్టించాలన్నారు. తల్లి ముర్రపాలల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే పోషకపదార్థాలు అధికంగా ఉంటాయని అన్నారు. తల్లి ముర్రపాళ్లే బిడ్డకు శ్రీరామరక్ష అన్నారు. అనంతరం గర్భవతులకు జగనన్న పోషక ఆహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు పసుపు కుంకుమలు పంపిణీ



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 8, మనం న్యూస్ : పట్టణం లోని ముప్పై నాలుగవ వార్డు మహిళలకు వార్డు ఇంచార్జ్ ఆర్కాడు శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం పసుపుకుంకుమలు అందజేశారు.ఇటీవల నిర్వహించిన వరలక్ష్మి వ్రతంను పురస్కరించుకొని పసుపు,కుంకములను మహిళలకు అందజేయాలనీ శాసన సభ్యులుబియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో అందజేస్తున్నట్టు శంకర్ తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ కమిటీసభ్యులు సుబ్బారెడ్డి, బాబు, నాగేంద్ర రెడ్డి, ముని రామయ్య, మోహన్, శరత్ పాల్గొన్నారు.

## అక్షరాస్యతతోనే సమాజ ప్రగతి సాధ్యం



శ్రీకాళహస్తి రూరల్, సెప్టెంబర్ 8, మనం న్యూస్: అక్షరాష్య తతోనే సమాజ ప్రగతి సాధ్యమని తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య అన్నారు.ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుల్లారెడ్డి కండ్రిగ ప్రాథమిక పాఠశాల గిరిజన కాలనీలో శుక్రవారం విద్యార్థులతో అవగాహన సదస్సులు తల్లిదండ్రులకు కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ బడిలోనే విద్యార్థులకు ప్రభుత్వము అనేక సదుపాయాలు కల్పిస్తున్నదని ప్రతి విద్యార్థి ఉపయోగించుకుని అభివృద్ధి బాటలో పయనించాలని అప్పుడే ప్రగతి సాధ్యమని తెలిపారు.ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యుత్తోనే పేదరికం దూరమని సమాజ ప్రగతి సాధ్యమని ప్రతి బిడ్డ పాఠశాలలోనే చేరాలని విద్య అభ్యసించి ప్రగతి బాటలో పయనించాలని కోరారు.పుల్లారెడ్డి కండ్రిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదరం ప్రజా ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో పుల్లారెడ్డి కండ్రిక గిరిజన కాలనీలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి అనంతరం ప్రతి బిడ్డను పాఠశాలకు పంపాలని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్ బాబు, సుబ్రహ్మణ్యం, నాగరాజు, కుప్పయ్య, రాధిక, జయచంద్ర విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాణిపాకం పోలీస్స్టేషన్ను తనిఖీ చేసిన చిత్తూరు డిఎస్పీ కె.శ్రీనివాస మూర్తి



చిత్తూరు/కాణిపాకం, సెప్టెంబర్ 8, మనం న్యూస్: చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి ఐపిఎస్ ఆదేసానుశారం శుక్రవారం నాడు కాణిపాకం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి చిత్తూరు డిఎస్పీ కె.శ్రీనివాస మూర్తి. ఈ సందర్భముగా మొదటగా గౌరవ వందనం స్వికిరించిన డి.ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాద్యతలను గుర్తుచేస్తూ ప్రజలతో ఎలా మెలగాలి అనే దానిపై సూచించారు. కాణిపాకం ఎంతో మహిమ కలిగిన ప్రదేశం అని నిత్యం భక్తులతో రద్దీగా ఉంటాదాని కావున గుడికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా ఉద్యోగం నిర్వర్తించాలని తెలిపారు. మండలాలలో జరిగే భూ తగాదాలు గురించి సమాచారం తెలుసుకొని వెంటనే ఉన్నతాధికారులకు తెలుపవలెను, మహిళల పై జరిగే నేరాలపై మరియు సైబర్ క్రైమ్ గురించి ప్రజలకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పించి ప్రజలను చైతన్య పరచాలని ఆదేశించారు. భద్రతా పరమైన చర్యల పై ఎటువంటి అలసత్వం వహించకూడదు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, స్టేషన్ లో వాహనాలను వేలం వేయించాలని స్టేషన్ రికారడ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ సి.ఐ. రవి శంకర్ రెడ్డి,, కాణిపాకం ఎస్.ఐ. శ్రీనివాస్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.చ

## పనే దైవంగా భావిస్తేనే పనిలో సంతృప్తి ఉంటుంది

- ఎంఇఓ బాబ్జి

పాకాల, సెప్టెంబర్ 8, మనం న్యూస్:మనం చేసే పనిలో దేవుణ్ణి చూసుకున్నప్పుడే చేసే పనిలో తృప్తి ఉంటుందని పాకాల మండలం విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు.మండలంలోని పది పుట్ల బయలు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీలమ్మ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సెప్టెంబర్ 5వ తేదీ అవార్డ్ అందుకున్న నేపథ్యంలో పాఠశాల ఆవరణలో పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్థులు శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులుగా యమ్.ఈ .ఓ.లు బాబ్జి ,లింగయ్య పాల్గొన్నారు.వారు మాటాడుతూ పనిలో దేవుణ్ణి చూసుకొని పని చేయడం వల్లే ఆమెకు ఈ అవార్డ్ వచ్చిందని అన్నారు.మీరు కూడా బాగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు.ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతో మంది మంచి పదవుల్లో ఉన్నారని తెలిపారు. అనంతరం ఆమెను ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటాచలం, సరితా కుమారి, మోహన్, యువరాజు, కేశవ రావు,జ్యోతి,వెంకట స్వామి,సి.ఆర్.పి.లు. శ్రీనివాసులు, ముని కృష్ణ ,కమిటీ చైర్మన్ లావణ్య, యమ్. పి.టి.సి. మధు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం



తొట్టంబేడు, సెప్టెంబర్ 8, మనం న్యూస్: పౌష్టిక ఆహారంతోనే పరిపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని సూపర్వైజర్ రాజేశ్వరి తెలిపారు. మండలంలోని రామచంద్రపురం, శివనాధపురం, శేషమ నాయుడు కండ్రిగ, ఈదులగుంట అంగన్వాడి కేంద్రాల్లో శుక్రవారం పౌష్టికాహార దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేస్తున్న పోస్ట్ కి ఆహారాన్ని గర్భవతులు, పాలిచ్చే తల్లులు క్రమం తప్పకుండా వినియోగించాలని కోరారు. అలాగే గర్భవతులు, పాలిచ్చే తల్లులు ప్రభుత్వం సరఫరా చేగే పౌష్టిక ఆహారంతో పాటు మన పరిసరాల్లో లభించే ఆకుకూరలు, కూరగాయలు విరివిగా తీసుకోవాలని కోరారు. తద్వారా తల్లి బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సురేఖ, శైలా కుమారి, ముని లక్ష్మి, అర్చన తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎగువ సాంబయ్యపాలెం, దిగువ సాంబయ్యపాలెం, బీడీ కాలనీ, తొట్టంబేడు, తొట్టంబేడు ఆది ఆంధ్ర వాడ అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మంజుల, మోహన్ రాణి, లత కిన్నెర, మీనాక్షి, ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో వేడుకగా ఉట్లోత్సవం



తిరుమల,సెప్టెంబర్ 8, మనం న్యూస్: శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా తిరుమలలో శుక్రవారం ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. శ్రీవేంకటేశ్వరస్వామివారికి గోకులాష్టమి ఆస్థానం నిర్వహించిన మరునాడు ఉట్లోత్సవాన్ని(శిక్యోత్సవం) నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులోభాగంగా శ్రీమలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై తిరువీధులలో ఊరేగుతూ పలు ప్రాంతాల్లో ఉట్లోత్సవాన్ని తిలకించారు. ముందు గా శ్రీ మలయప్పస్వామివారు, శ్రీకృష్ణస్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా శ్రీ పెద్దజీయర్ మఠానికి వేంచేపు చేశారు. అక్కడ ఆస్థానం చేపట్టారు. ఆ తరువాత హథీరాంజీ మఠానికి, కర్ణాటక సత్రాలు తదితర ప్రాంతాల్లో ఉట్లోత్సవం నిర్వహించారు. శ్రీవారి ఆలయం ఎదుట ఉట్లోత్సవం ఉత్సాహంగా జరిగింది. సాయంత్రం నుండి రాత్రి వరకు ఆద్యంతం కోలాహలంగా సాగిన ఈ ఉట్లోత్సవంలో స్థానికులు, భకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉట్లను పగులగొట్టారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, తిరుమల చిన్నజీయర్స్వామి,ఈవో ఎవి. ధర్మారెడ్డి,శ్రీవారి ఆలయ డెప్యూటీ ఇఒ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలు నిబంధనలపై నిర్వహించాలి

- ఎస్ఐ చంద్రశేఖర్



రామసముద్రం, సెప్టెంబర్ 8, మనం న్యూస్: మండలంలో జరగబోయే వినాయక చవితి పండుగను నిబంధనలతో నిర్వహించుకోవాలని ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం విలేకురల సమావేశంలో ఎస్సై చంద్రశేఖర్ మాట్లాడుతూ, వినాయక చవితి పండగ సందర్భంగా ఏర్పాటు చేయబోయే మండపాల నిర్వహణకు ,సంబందించి ఊరేగింపులకు, సూచనలు సలహాలను తెలియచేయడం జరిగింది. నిర్వాహకులు మండపాలు ఏర్పాటుకు ముందుగా అనుమతి తీసుకోవాలని ఎస్సై తెలిపారు. మండపాలు ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని ముందుగా పోలీస్ వారికి రెవిన్యూ వారికి చూపించి అనుమతి తీసుకోవాలని అని అన్నారు. ఎస్సై మాట్లాడుతూ మండపాల ఏర్పాటులో ఎక్కువ శబ్దం వచ్చే డీజే ప్రదర్శనలు నిషేధమని, నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలి అని అన్నారు. నిమజ్జనం కూడ ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు చేపట్టాలన్నారు. మండపాలు దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా నిర్వాహకులపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై చంద్రశేఖర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడిగా జగదీశ్వర్



కుప్పం, సెప్టెంబర్ 8, మనం న్యూస్: భారతీయ జనతా పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడిగా జగదీశ్వర్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. 2024 ఎన్నికల్లో దేశవ్యాప్తంగా భాజపా గెలవడం తధ్యమని, మళ్లీ ప్రధానిగా నరేంద్ర మోడీ ఉంటారన్నారు. ఈ సందర్భంగా ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తులసి నాథ్ శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- సంబంధింత శాఖలుసమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను అవసరమైనఏర్పాట్లు చేయండి
- బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయండి
- జిల్లా ఇంచార్జి కలెక్టర్



కాణిపాకం, సెప్టెంబర్ 8, మనం న్యూస్: సెప్టెంబర్ 18 నుండి అక్టోబర్ 8 వరకు జరుగు స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు.. శుక్రవారం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించి జిల్లా ఇన్చార్జి కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు ఎం.ఎస్. బాబు,కాణిపాకం దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి,ఈఓ వెంకటేశులతో కలిసి రెవెన్యూ, పోలీసు, ట్రాన్స్కో, ఫైర్, హెల్త్ ఇతర సంబంధిత శాఖలతో సమన్వయసమావేశాన్ని కాణిపాక పరిపాలన భవనం లోని సమావేశపు మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ... పవిత్రపుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 18 నుండి అక్టోబర్ 8 వరకు జరగనున్న నేపథ్యం



లో ఇందుకు సంబంధించినఏర్పాట్లను పగడ్బందీగా చేయాలనిఅధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని బ్రహ్మోత్సవాలు అత్యంతపకడ్బందీగాభక్తులకుఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి విజయవంతంగానిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు అందరికీ ఆదేశాలు ఇవ్వడంజరిగిందన్నారు. ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ వారు చొరవ తీసుకొని బ్రహ్మోత్సవాలకు కావలసిన సౌకర్యాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టారని వివిధ శాఖలకుసంబంధించి కేటాయించిన పనులుసమర్థవంతంగా నిర్వహించేలా తగు ఆదేశాలు ఇవ్వడంజరిగిందన్నారు పారిశుద్ధ్యం, త్రాగునీరు, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై మరియు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి దీనికి అనుబంధంగా అన్ని శాఖల అధికారులు మూడు షిఫ్టులలో విధులు నిర్వర్తించేలా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. భక్తులసదుపాయాల పరంగా ఎటువంటి అసౌకర్యం జరిగినకమాండ్ కంట్రోల్ రూమ్ కు సమాచారం అందేలా తద్వారా సంబంధిత శాఖలకుసమాచారం వెళ్లి చర్యలు చేపట్టేలా ఏర్పాటు చేయాలన్నారు.. పాలక మండలి, స్థానికశాసనసభ్యులతో సమన్వయం చేసుకొనిబ్రహ్మోత్సవాలనువిజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలుచేపడుతుందన్నారు. రైల్వే స్టేషన్ల నుండి ముఖ్యంగాతమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుండి తిరుపతి,బెంగళూరు వేలూరు నుండి మరియు రైల్వే స్టేషన్స్ నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించామన్నారు..పూతలపట్టు శాసన సభ్యులు ఎం.ఎస్. బాబు మాట్లాడుతూ.. పుణ్యక్షేత్రమైన కాణిపాకబ్రహ్మోత్సవాలనువిజయవంతం చేసేందుకు అందరి అధికారులు సమన్వయంతో పని చేయాలనితెలిపారు. ప్రతి భక్తునికి స్వామివారి దర్శన భాగ్యం సంతృప్తి గా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.చైర్మన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబరు 18 నుండి అక్టోబర్ 8 వరకు నిర్వహించు ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈవో వెంకటేశు మాట్లాడుతూ ఆలయం తరపున బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను వివిఐపి లకు వీఐపీలకు అందరికీ అందజేయడం జరిగిందని, చంటి పిల్లల తల్లుల కు వృద్ధులకు మరియు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు..ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ సుధాకర్, జెడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం జితేంద్ర నాథ్ రెడ్డి, డాక్టర్ ప్రభావతి, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, డిపిఓ లక్ష్మి చిత్తూర్ ఆర్డీవో రేణుక, ఏ ఈ ఓ కృష్ణారెడ్డి,విద్యాసాగర్ రెడ్డి,రవీంద్రబాబు, హరి మాధవరెడ్డి సూపరిండెంట్లు తహసీల్దార్ సుశీల, ఎంపీడీఓ నాగరాజు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## దేవాలయ భద్రతపై ఆక్టోపస్ కమాండోస్ సమీక్ష సమావేశం



శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 8, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం భద్రతపై శుక్రవారం అక్టోపస్ కమండోస్ అధికారులు సమీక్ష నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం సమావేశ మందిరంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,ఆక్టోపస్ అదనపు ఎస్పీ, కె. రామ చంద్ర మూర్తి, ఆక్టోపస్డిఎస్పీ ఎం.చిన్న కొండయ్యలు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం భద్రతకు సంబందించిన ఏర్పాటు,భవిష్యత్తులో టెర్రిస్టులు ముకుమ్మడి దాడులు జరిగినప్పుడు ఏ విధంగా భక్తులని, దేవాలయం ఆస్తులని ఎలా కాపాడాలి అని దేవస్థానం అధికారులతో ఎస్పీఎఫ్ సిబ్బందితో హోం గార్డ్ సిబ్బందితో, దేవస్థానం సెక్యూరిటీ సిబ్బందితో భద్రత విషయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు స్వామి వారి దేవస్థానంలో ఉన్న సెక్యూరిటీ సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు దర్శనాలు చేయించి ఎక్కడ తొక్కిస లాట జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా ఎక్కడైనా అత్యవసర సమయంలో సెక్యూరిటీ సిబ్బంది సరిపోదు కాబట్టి ఆక్టోపస్ మోర్క్ డ్రిల్ తో పాటు దేవస్థానా నికి సెక్యూరిటీ సిబ్బందిని పెంచే విదంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. ఆక్టోపస్ అదనపు ఎస్పీస్పందిస్తూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రశీలో మొత్తం దేవాలయాల్లో పర్యటన చేస్తున్నామని తెలిపారు. అక్కడున్న ప్రస్తుతం ఉన్న భద్రత ఇంకా అవసరమైన భద్రతపై చర్చిస్తున్నామని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు అవసరమైన భద్రత పై రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. ఆక్టోపస్ డి.ఎస్.పి ఎం.చిన్న కొండయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉన్న సిబ్బంది సరిపోదని ఇంకా సిబ్బందిని పెంచాల్సిన అవసరంఉందన్నారు. కార్యక్రమంలో, శివాజీ, ట్రైనింగ్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, కుమార్ వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అంజు యాదవ్, దేవస్థానం అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్నం, ఏఈఓ సతీష్ మాలిక్,దేవస్థానం సూపరెండెంట్ శ్రీహరి, ఏఈ కిషోర్ కుమార్, వేణుగోపాల్, శోభారాణి, ఎలక్ట్రికల్ ఏఈ మురళి,దేవస్థానం సిఎస్ఓ రాజశేఖర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రసాద్, ఎస్పీఎఫ్ సిబ్బంది చంద్రమౌళి రెడ్డి, ఎల్లారెడ్డి, హోంగార్డు రాజశేఖర్, చెంచయ్య, సెక్యూరిటీ సూపర్వైజర్ చంద్రమౌళి, సుబ్బారావు, మరియు ఆక్టోపస్ కమాండోస్ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహార వారోత్సవ వేడుకల్లో సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి



రేణిగుంట, సెప్టెంబర్ 8, మనం న్యూస్: విప్పమాని పట్టడ గ్రామ పంచాయతీ నందు గల వేమాపురం సంజీవరెడ్డి కాలనీ నందుగల అంగన్వాడి స్కూల్ నందు పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా రేణిగుంట మండలం ప్రాజెక్టు డైరెక్టర్ సిడిపిఓ కృష్ణ మంజరి ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామ సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి యొక్క అధ్యక్షతన సంపూర్ణ పౌష్టికాహార కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ గర్భవతులకు మరియు బాలింతలకు, చిన్న పిల్లల తల్లులకు పౌష్టికాహారం యొక్క విలువలను వాటిని తినటం వల్ల కలిగే ప్రయోజనాలను, గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చిన్న పిల్లలకు మనము ఇవ్వవలసిన తల్లిపాలు యొక్క ప్రాముఖ్యత మరియు పౌష్టికాహారం యొక్క విలువను గురించి క్షుణ్ణంగా తెలియజేయడం జరిగినది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అధికారులకు గ్రామ ప్రజలకు అందరికీ శుభాభినందనలు తెలుపుతూ ఇలాంటి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ఉన్నత ఆశయాలతో ప్రవేశపెట్టడం. కావున మనమందరం కూడా ఆయన యొక్క రుణం తీర్చుకునే అవకాశం ఇచ్చినది కనుక రాబోవు ఎన్నికలలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకొని మరియు అదేవిధంగా మన యొక్క శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మన నియోజకవర్గము తరపున అఖండ మెజారిటీతో గెలిపించుకొని తద్వారా మన ముఖ్యమంత్రివర్యులు తర్వాత కూడా ముఖ్యమంత్రిగా 2024లో ఎన్నుకోవాలని అందరికీ తెలియజేసారు. అదేవిధంగా ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్క మహిళలు మరియు చిన్నపిల్లలు పౌష్టికాహారం భుజించి ప్రతి ఒక్కరు ఆరోగ్యం వంతులుగా జీవించాలని తద్వారా గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అదేవిధంగా ముందుకు పోవాలని గ్రామ ప్రజలకు సర్పంచ్ తెలియజేయడం జరిగినది. కార్యక్రమానికి విచ్చేసినటువంటి సిడిపిఓ మరియు సూపర్వైజర్ అదేవిధంగా వైద్య సిబ్బందికి అంగన్వాడీ సిబ్బందికి గ్రామ ప్రజలకు అందరికీ తెలియజేసుకోవడం జరిగినది.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

- ఒకరి పరిస్థితి విషమం..



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 8, మనం న్యూస్ : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటనకు సంబంధించి ముదివేడు ఎస్సై ముబీన్ తాజ్ కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. తమిళనాడు రాష్ట్రం కంచికి చెందిన ఎం. విజయమనోహర్ (47) గురువారం రాత్రి అనంతపురం జిల్లా తాడిపత్రి నుంచి లారీకి బండల లోడు చేసుకుని తమిళనాడుకు బయలుదేరాడు. శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని కురబలకోట మండలం అంగళ్లు సమీపాన ఉన్న దొమ్మన్న బావి వద్దకు రాగానే కల్వర్టు పనులు జరుగుతున్న ప్రదేశంలో ముందు వెళుతున్న కారు మట్టిలో కూరుకుపోయి ఆగి ఉండడంతో గమనించుకోని లారీ కారును ఢీకొని అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో విజయ్ మనోహరన్ తీవ్రంగా గాయపడ్డాడు. అదే సమయంలో పీటీఎం మండలం మల్లెలకు చెందిన టి. బాలకృష్ణ శాస్త్రి (65) కారులో మదనపల్లె కు వెళుతూ లారీని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదం లో బాలకృష్ణ శాస్త్రి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన స్థానికులు లారీ డ్రైవర్ విజయ మనోహరన్, శాస్త్రి లను 108 లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. బాలకృష్ణశాస్త్రి పరిస్థితి విషమంగా మారడంతో బెంగళూరుకు రెఫర్ చేశారు. ఈ మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముబీన్ తాజ్ తెలిపారు.

## పిఇఎస్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రారంభోత్సవం




కుప్పం, సెప్టెంబర్ 8, మనం న్యూస్ : పి.ఇ.ఎస్ నర్సింగ్ కాలేజ్ నందు బిఎస్సి నర్సింగ్ 18వ బ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమముపి.ఇ.ఎస్ నర్సింగ్ కాలేజ్ నందు 18 వ బ్యాచ్ విద్యాసంవత్సరాన్ని డీన్మరియు ప్రిన్సిపాల్ డా.1 హెచ్ఆర్ కృష్ణా రావు, మెడికల్ సూపరింటెండెంట్ డా వసుబ్రమణ్య, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా అభిరామి ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా తిరుపతి పద్మావతమ్మ గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ప్రిన్సిపాల్ డా వ మరియా రోజమ్మ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగావారు మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిలో ఆద్యులైన నైటింగేల్ కొనియాడారు .ఈ సందర్భంగా విద్యార్థులకు తమ సొంత అనుభవాలను తెలియజేసారు. సేవలనునైటింగేల్ ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి అంకిత భావంతో మెలగాలనితెలియజేసారు .ఈ సందర్భంగా డీన్ మరియు ప్రిన్సిపాల్ డా హెచ్ఆర్ కృష్ణా రావుమాట్లాడుతూ పిఇఎస్ నర్సింగ్ కాలేజీ నందు నర్సింగ్ విద్యను అభ్యసించే విద్యార్థులుఅంకితభావంతో సేవలందిస్తారని అలాగే విద్యతోపాటు అన్ని రంగాలలో ముందుంటారనితెలియజేసారు. మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్రమణ్య ఎన్కె మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు వైద్యసేవలలో అంకిత భావంతో ఉండడమే కాకుండా రోగికోలుకోవడానికి ధైర్యాన్ని అందించి వ్యాధి తీవ్రత తగ్గడానికి ఎంతో తోడ్పాటు అందిస్తారనితెలియజేసారు .అలాగే నర్సింగ్ కాలేజీ ప్రొఫెసర్ డా. సునీత దేవి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీన్ మరియు ప్రిన్సిపాల్. హెచ్ ఆర్ కృష్ణా రావు, మెడికల్సూపరింటెండెంట్ డావ సుబ్రమణ్య ఎన్కె, కాలేజీ అడ్వైసర్ డా.విజెవి రెడ్డి నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా అభిరామి, వైస్ ప్రిన్సిపాల్ డా డేనియల్ అరుణ్కుమార్, సిబ్బంది మరియు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## దాసరి మఠంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



తిరుపతి, సెప్టెంబర్ 8, మనం న్యూస్: స్థానిక రాయల చెరువు రోడ్డు, కంభత్ ఆల్వార్ మఠం (దాసరి మఠం) నందు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా గురువారం నిర్వహించడం జరిగింది. ఉదయం స్వామి వారికీ సుగంధ ద్రవ్యలతో అభిషేకం నిర్వహించి, స్వామి వారికీ అలంకరణ నిర్వహించన పిమ్మట స్వామి వారినీ భక్తులు పెద్ద సంఖ్యలో దర్శం చేసుకొని స్వామి వారి కృపకి పాత్రుళ్ళు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి మఠం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పిట్టల దొరలా చంద్రబాబు హామీలు

- 2014లో బాబు వస్తె జాబు వస్తుందన్నాడు
- నిరుద్యోగులకు పంగనామాలు పెట్టాడు
- పప్పు లోకేష్‌కు మంత్రి పదవి కట్టబెట్టాడు
- రైతులకు రుణమాఫీ ,బంగారు రుణాలు మాఫీ, డ్వాక్రా రుణాలు మాఫీ అంటూ అందరినీ నట్టేట ముంచాడు
- పేద ప్రజలకు మూడు సెంట్లలో పక్కా గహాలు అంటూ చుక్కలు చూపించాడు
- 200 కోట్లు ప్రజల డబ్బుతో హైదరాబాద్‌లో ప్యాలెస్ నిర్మించుకున్నాడు
- స్వర్ణాంధ్ర ప్రదేశ్ చేస్తానంటూ సర్వం దొబ్బేశాడు
- మోసపూరిత హామీలతో మళ్ళీ ఓట్లడిగితే చంద్రబాబు పల్లు రాలగొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- వచ్చే ఎన్నికల్లో వెయ్యి అడుగుల గోతిలో బాబును పూడ్చి పెడతాం
- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్
- చంద్రబాబు విశ్వసనీయతపై చర్చావేదిక గ్రాండ్ సక్సెస్




కర్నూలు సెప్టెంబర్ 08, మనం న్యూస్ : మళ్ళీ ముఖ్యమంత్రి కావాలన్న ఆశతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిట్టల దొరలా ఏవి బడితే అవి ఉత్తుత్తి హామీలు ప్రకటిస్తున్నాడని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ ఆరోపించారు.ఈ మేరకు శుక్రవారం నాడు వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సి.హెచ్ మద్దయ్య, దేవపూజా ధనుంజయ ఆచారి, బత్తుల లక్ష్మీకాంతయ్య ఆధ్వర్యంలో స్థానిక దేవనగర్ లోని ఎమ్మెస్ 9 టెల్ ఫంక్షన్ హాలు నందు చంద్రబాబు హామీలు నమ్మశక్యమేనా ?అంటూ చంద్రబాబు విశ్వసనీయతపై చర్చా వేదిక నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో బాబు వస్తే జాబు వస్తుంది,ఇంటికొక ఉద్యోగం ఇస్తామని ఊదరగొట్టి ఊరూరా ప్రచారం చేసి నిరుద్యోగులను మోసగించి ముఖ్యమంత్రి అయ్యాక ఎటువంటి ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసగించిన మోసగాడు చంద్రబాబు నాయుడు అని బోస్ వ్యాఖ్యానించారు. రైతులకు రుణమాఫీ చేస్తాం, బ్యాంక్‌లలో బంగారంపై తీసుకున్న రుణాలు మాఫీ చేస్తాం, మహిళలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తాం అంటూ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏమీ చేయకుండా ప్రజలను నట్టేట మించిన ఘనుడు చంద్ర బాబు నాయుడు అని బోస్ ఆరోపించారు. పేద ప్రజలకు ఉచితంగా మూడు సెంట్ల స్థలంలో పక్కా గహాలు నిర్మిస్తాం అంటూ ముఖ్యమంత్రి అయ్యాక పేద ప్రజలకు చుక్కలు చూపించిన మోసగాడు చంద్రబాబు అని తిట్టి పోశారు.ముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంపై దష్టి పెట్టకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజల డబ్బును దోపిడీ చేసి హైదరాబాద్ లోని తన పాత ఇంటిని పడగొట్టి దాదాపు రెండు వందల కోట్లు అవినీతి సొమ్ముతో స్వర్ణ ప్యాలెస్ ను తలపించేలా నూతన భవంతిని నిర్మించుకున్న దోపిడీ దొంగ చంద్రబాబు అని సుభాష్ మండిపడ్డారు.స్వర్ణాంధ్రప్రదేశ్ సాధిస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన బాబు 2014 నుండి 2019 వరకు తన పదవీ కాలమంతా సర్వస్వం దోచుకున్నాడని విమర్శించాడు.మళ్ళీ ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తా,అద్భుతాలు సష్టిస్తా అంటూ తప్పుడు హామీలు ప్రకటిస్తే చంద్రబాబు పల్లు రాలగొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కుట్రలు, కుతంత్రాలతో రాష్ట్ర రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్న చంద్ర బాబును వచ్చే ఎన్నికల్లో వెయ్యి అడుగుల గోతిలో పూడ్చి పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.అనంతరం సి హెచ్ మద్దయ్య, దేవపూజ ధనుంజయ్య ఆచారి, బెల్లం మహేశ్వర రేడ్డి వ్యవసాయ సలహా మండలి చ్కెర్మన్ బత్తుల లక్ష్మికాంతయ్య వైఎస్‌ఆర్సీపీ గాజుల శ్వేతరెడ్డి మహిళా విభాగం రిజినల్ కో ఆర్డినేటర్. గడ్డం రామకష్ణ, రిటైర్డ్ ఎం.ఆర్. ఓ అజయ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును చిత్తు చిత్తు గా ఓడించి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు..ఇచ్చిన మాటకు కట్టుబడే ఏకైక నాయకుడు జగన్ మోహన్ రెడ్డి మాత్రమే నని కొనియాడారు.వినూత్నంగా సాగిన ఈ చర్చా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, మేధావులు డి. కే. రాజశేఖర రాష్ట్ర కార్యదర్శి బిసి విభాగం. గడ్డం రామకష్ణ సీనియర్ బిసి నేత. అజయ్ కుమార్ రిటైర్డ్ ఎం ఆర్ ఓ .కష్ణోజీరావు అరె కటిక సంఘం. మద్దూరు శివ. బెస్త శ్రీనివాసులు. సత్యనారాయణ ఆచారి తదితరులు పాల్గొన్నారు

## రైతులకు సంపూర్ణ మిశ్రమ దాన పంపిణీ



మంత్రాలయం , సెప్టెంబర్ 08, మనం న్యూస్ : మంత్రాలయం మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామ రైతులకు ప్రభుత్వం తరుపున సబ్సిడీ కింద మంజూరైన 20 యూనిట్లు సంపూర్ణ మిశ్రమ దానను ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాలు మేరకు కల్లుదేవకుంట సొసైటీ చైర్మన్ కె రఘునాథరెడ్డి, మండల పశువైద్యాధికారి అశోక్ కుమార్ చేతుల మీద శుక్రవారం వైద్య కేంద్రంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు ప్రభలు వ్యాధులు, వాటి నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించారు. వర్షాభావ పరిస్థితిల్లో రైతులు తమ పశువులకు అవసరమైన పశుగ్రాసాలను సాగు చేసుకుని శాస్త్రీయ పద్ధతుల్లో వాడుకోవాలన్నారు. సంపూర్ణ మిశ్రమ దాన ఒక యూనిట్ ధర 3160 కాక , రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో 1300 రూపాయలు చెల్లిస్తే రెండు క్వింటాల దాన ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతుల దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జేవివో వరప్రసాద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బృందావనానికి విశేష పూజలు



మంత్రాలయం, సెప్టెంబర్ 08, (మనం న్యూస్ ) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో శుక్రవారం స్వామి మూల బృందావనానికి విశేష పుష్పాలతో అలంకరించారు. పీ ఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి విశేష పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యం సమర్పించారు. అనంతరం మూల బందావనాన్నికి విశేష పుష్పాలతో అలంకరించారు. భక్తులు ముందుగా గ్రామ దేవత శ్రీ మంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బందావనాన్ని దర్శించు కుని మొక్కులు తీర్చుకున్నారు. మత్తిక బందావనాన్ని స్వర్ణ పల్లకిలో ఉంచి మఠం ప్రాకారంలో ఘనంగా ఊరేగించారు. రాత్రి ఉత్సవ మూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను, గజ, కొయ్య, వెండి, బంగారు రథోత్సవాలపై ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ ఘనంగా ఊరే గించారు. ఉత్సవ రాయలకు ఉయ్యాల సేవ చేసి హారతి ఇచ్చారు.

## శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి దేవాలయం నందు 5వ వార్షికోత్సవ రుద్ర మాలు



పత్తికొండ సెప్టెంబర్ 08, మనం న్యూస్: పట్ట ణంలో స్థానిక డిగ్రీ కళాశాల వెనుక ఉన్న పార్వతి కొండపై వెలసిన శ్రీ పార్వతీ పరమేశ్వరుల దేవాలయం నందు స్వస్తిశ్రీ శోభకతా నామ సంవత్సర నిజ శ్రావణ భద్ర దశమి అనగా శనివారం ఆరుద్ర నక్షత్రం నందు ఉదయం పార్వతీ పరమేశ్వరులకు ఐదవ వార్షి కోత్సవం సందర్భంగా గణపతి పూజ మహా సంకల్పం పుణ్యహావాచనం, కలశపూజ, మహాన్యాస, పూర్వక ఏకాదశ రుద్రపారాయణం మరియు గణపతి, ఆంజనేయస్వామి, నవగ్రహా, పార్వతీ పరమేశ్వరుల రుద్రె మాలు జరుగుచున్నట్లు ఆలయ ధర్మకర్త బిటి ఈరన్న శుక్రవారం తెలిపారు మరియు మధ్యాహ్నం పూర్ణాహుతి కార్యక్రమం జరుగును ఈ యొక్క రుద్ర మేములు చెట్టి శ్రీకాంత్ ఆచార్ వారి ఆధ్వర్యంలో జరుగును ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల చేత గర్భగుడి యందు ఈ పార్వతీ పరమేశ్వరుల స్వామి వారికి అభిషేకము చేయించబడును మరియు శ్రీశైల కంకణాలు కట్టబడును అని భక్తులు ఈ యొక్క సువర్ణ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఆలయం ధర్మకర్త బి.టి ఈరన్న పట్టణ ప్రజలను వివిధ గ్రామాల ప్రజలను ఆహ్వా నించారు

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



కర్నూలు సెప్టెంబర్ 08, మనం న్యూస్: వ్యాపారవేత్త శ్రీనివాసులు, డాక్టర్ వంశీధర్ రెడ్డి ఆర్థిక సౌజన్యంతో శుక్రవారం కర్నూలు మండల పరిధిలోని ఆర్ కొంతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని సావిత్రమ్మ, పాఠశాల పి.డి రాజశేఖర్ పాల్గొని క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్.ఎం సావిత్రమ్మ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. రానున్న ఎస్జీ.ఎఫ్ క్రీడా పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి పాఠశాలతో పాటు గ్రామనికి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలను తీసుకొని రావాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయిని కష్ణవేణి, భాష, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్స్ అక్టోబర్ 15లోపల డిస్పోస్ చేసేలా చర్యలు తీసుకోండి

- జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య



కర్నూలు, సెప్టెంబర్ 08, మనం న్యూస్ : పాణ్యం నియోజ కవర్గంలో పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్స్ అక్టోబర్ 15వ తేదీలో పల డిస్పోస్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై పాణ్యం నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ పాణ్యం నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్స్ అక్టోబర్ 15వ తారీఖు లోపల డిస్పోస్ చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏఈఆర్‌ఓలు క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఏవైనా మార్పులు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. వైఎస్ఆర్సిపి, బీఎస్పీ పార్టీలు ప్రతిని ధులు మాట్లాడుతూ ఓటర్ల ఇంటింటి రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, ఓటర్ల నమోదుకు సంబంధించి ప్రజలలో అ వగాహన కలిగేలా క్షేత్ర స్థాయిలో అవగాహన సదస్సులు, వి ద్యాసంస్థల్లో కూడా యువతకు అవగాహన కలిగేలా సద స్సులు నిర్వహించాలని, కొంతమంది బిఎల్వో లు ఇంటింటికి వెళ్లకుండానే వెరిఫికేషన్ చేసినట్లు నమోదు చేస్తున్నారని ఇన్చా ర్జి కలెక్టర్‌కు తెలియజేశారు. ఇంటింటి రీ సర్వే ను పకడ్బం దీగా నిర్వహించేందుకుగాను ఇద్దరు ప్రత్యేక అధికారులను కూడా నియమించామని సర్వేలో ఎటువంటి లోపాలు లేకుండా జరుగుతుందని, ఓటర్లకు అవగాహన కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో కళాశాలలోనూ అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సిబ్బందిని ఆదేశించామని, బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారని, అలా సర్వే చేయని బిఎల్‌ఓలు ఉంటే ఫిర్యాదు చేస్తే అలాంటి వారిపై కఠి న చర్యలు తీసుకుంటామని ఇన్చార్జి కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ ఏఈఆర్వోలు, వైఎ స్ఆర్సిపి, బీఎస్పీ పార్టీల ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

# చట్టానికి ఎవరు అతీతులు కాదు

- రూ.118 కోట్ల ముడుపుల విషయంపై చంద్రబాబు, టీడీపీ నేతలు మౌనంగా ఎందుకున్నారు
- ఆధారాలతో దొరికిపోయావ్ బాబూ ఇక జైలుకే.
- రూ.118 కోట్ల లంచం బాగోతంపై ఇప్పటికే ఐటీ నోటీసులు
- ఈ కేసులో బాబు స్టే తెచ్చుకోవడం కూడా కష్టమే
- పక్కాగా డాక్యుమెంటరీ ఎవిడెన్స్, సాక్షుల వాంగ్మూలం
- బాబు నేరానికి పదేళ్ల లేదా జీవిత ఖైదు శిక్ష!





కర్నూలు, సెప్టెంబర్ 08, మనం న్యూస్: ఈరోజు కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీడియా సమావేశం ముఖ్య ఉదేశ్యం ఏమనగా గజదొంగ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఐ.టి శాఖ వారు ఇచ్చిన నోటీస్‌పై నాయడు సమాధానం ఇవ్వాలి.మాజీ సీ.ఎం చంద్రబాబు నాయుడు ను అరెస్ట్ చేయాలని డిమాండ్.సమావేశంలో పాల్గొని మీడియాతో మాట్లాడిన వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు. వైస్సార్సీపీ నాయకులు మద్దయ్య, కార్పొరేటర్ వాసు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కేదార్ నాథ్, నాయకులు నవీన్ ,పార్ల సూర్యుడు ,యూనుస్ మాట్లాడుతూ – నిన్న రాయలసీమ.. నేడు పచ్చని సీమ! భీమవరంలో మరో పుంగనూరు..అక్కడ చల్లా బాబు.. ఇక్కడ చింతమనేని.పుంగనూరులో చంద్రుబాబు కనుసన్నల్లో దౌర్జన్యాలకు తెగబడగా... భీమవరంలో లోకేశ్ ప్రోద్బలంతో పేట్రేగిపోయాయి. పుంగనూరు, భీమవరంలో హింసను ప్రేరేపించడమే కాకుండా, లా అండ్ ఆర్డర్‌ను సవ్యంగా నిర్వహిస్తున్న పోలీసులపైన దాడి చేసి, వారి రక్తం కళ్ళజూశారు.ఈ పని చంద్రబాబు, లోకేశ్‌లు ఎందుకు చేయించారు అంటే, పోలీసులు సహనం కోల్పోయి కాల్పులు జరుపుతారని, అలా కాల్పులు జరిగితే.. కొందరైనా మరణిస్తే.. వారి శవాలతో శవ రాజకీయం చేయాలని బాబు, కొడుకుల తాపత్రయం. రెండు ఘటనల్లో, పోలీసులు దెబ్బలు తిన్నారే కానీ.. చంద్రబాబు, లోకేశ్‌ల కుట్రలు అమలు కాకుండా.. తమ రక్తాన్ని ధారపోశారు తప్ప, ఎక్కడా సంయమనం కోల్పోలేదు. లోకేష్ పాదయాత్రలో సంఘవిద్రోహ శక్తులు, రౌడీ షీటర్లు ఉన్నారు. యువగళం ఎర్ర టీషర్టుల ముసుగులో ఇతర ప్రాంతాల నుంచి రౌడీ షీటర్లను తెచ్చి దాడులకు తెగబడుతున్నారు. కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు. గెలుస్తాం అన్న నమ్మకం ఏకోశాన లేని పార్టీలు, లేని నాయకులు మాత్రమే హింసను ప్రేరేపిస్తారు, ప్రజల్ని రెచ్చగొడతారు. అలజడులు సష్టించాలని ప్రయత్నిస్తారు. ఇప్పుడు చంద్రబాబు, లోకేశ్‌లు చేస్తున్నదీ అదే.ఆంధ్రప్రదేశ్‌లో నాటి ముఖ్యమంత్రి, నేటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు ప్రత్యక్షంగా చేసిన అవినీతిపై పక్కా ఆధారాలతో దొరికిపోయాడు కాబట్టి, అతన్ని శిక్షించాల్సిన అవసరాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేస్తోంది. చంద్రబాబు నాయుడు వయస్సు అయిపోయింది. రాజకీయ జీవితం అయిపోయింది. శక్తి అయిపోయింది. ఇప్పుడు చంద్రబాబుకు మిగిలిందిక పాత పాపాలకి, దుర్మార్గాలకు, వెన్నుపోట్లకి, లంచాలకి పరిహారం మాత్రమే. ఇప్పుడు చంద్రబాబు సమాధానం చెప్పే స్థితిలో లేడు. ఏవయ్యా నువ్వు... రూ.118 కోట్లు కంపెనీల రూటింగ్ ద్వారా లంచం తీసుకున్నావు అని సాక్ష్యాధారాలతో సహా భారత ఐటీ శాఖ నోటీసులు ఇస్తే.. ఒకేసారి అనేక మంది దొంగలకి తేలు కుట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు మద్దయ్య,కార్పొరేటర్లు షాషా వాలి,జుబైర్ అహ్మద్, యూనుస్ బాషా వాసు,నాయకులు రైల్వే ప్రసాద్, పర్వేజ్ ఖాన్హకీమ్, ఫైరోజ్, ఖాదర్ బాషా, కేదార్నాథ్, సూర్యుడు, నవీన్, యూనుస్, కష్ణ , రాజశేఖర్, లక్ష్మణ్, ఫరూక్, రశేఖర్, ఆరిఫ్, బాబూ, అరుణ్, షబ్బీర్, శానవాజ్, చాంద్, ఏలీయా, చిన్న బాబూ, ఆంజనేలు, ఈసాక్, వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

- అత్యధిక ఎమ్మెల్యే సీట్లు కేటాయించిన పార్టీకే బీసీల మద్దతు
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చింతకుంట కురుమూర్తి



నందికొట్కూరు టౌన్, సెప్టెంబర్ 08, (మనం న్యూస్) : నందికొట్కూరు జాతీయ బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు పాలూరు శ్రీనివాసులు న్యాయవాది వారి ఆధ్వర్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు కురుమూర్తి అధ్యక్షతన శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చింతకుంట కురుమూర్తి మాట్లాడుతూ... నందికొట్కూరు పట్టణంలో మొట్టమొదట జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసినటువంటి సీనియర్ నాయకులు పాలూరి శ్రీనివాసులు , ఎంతగానో బీసీల అభ్యున్నతికి కషి చేశారని తెలియజేశారు. దశాబ్దాల పాటు బీసీలు వెనుకబడి ఉండటం వలన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, అభివద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి భారతదేశంలో 56 శాతం బీసీలు ఉన్నప్పటికీ రాజకీయంగా అన్ని రంగాలలో కూడా వెనకబడి ఉన్నటువంటి బీసీలకు దేశవ్యాప్తంగా అనేక రాజకీయ పార్టీలు మారినా కూడా బీసీల తలరాతలు మాత్రం మారలేదు అందువలన బిసి లకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి అలాగే బిసిలకు రాజ్యాధికారంలో భాగం కావాలి, అనేక రాజకీయ పార్టీలు మన రాష్ట్రంలో ఉన్న కూడా ఉన్నత వర్గాలకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం జరుగుతుంది జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున దీన్ని మేము వ్యతిరేకిస్తున్నాం 60 శాతం ఉన్న బీసీలకు ఏ పార్టీ అయితే రాష్ట్రంలో అత్యధిక ఎమ్మెల్యే సీట్లు కేటాయించినటువంటి పార్టీకి మా పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కుల వత్తులకు ఆధారంగా మూడు లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద ప్రతి ఒక్క కుల వత్తుల వాళ్ళు సచివాలయంలో అప్లై చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు సిడి ఆంజనేయులు, పగడాల మండల అధ్యక్షులు బలరాముడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు వడ్డే శివమణి, నరసింహులు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ఓటరు తనిఖీ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయండి

- జిల్లా ఇంచార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

కర్నూలు, సెప్టెంబరు, 08, మనం న్యూస్ : ఓటర్ల ఇంటింటి తనిఖీ వివరాలను ఆన్లైన్ నందు నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని ఎన్నికల సిబ్బందిని జిల్లా ఇంచార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలు నందు స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా ఇంచార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి ఓటరు తనిఖీ వివరాలను పునఃపరిశీలించడానికి జిల్లా పంచాయతీ అధికారి, పిడి డ్వామాను నియమించడం జరిగిందని, వారు అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారన్నారు. డెత్, జంక్ క్యారెక్టర్స్ ఉన్న వాటిపై కూడా ప్రత్యేక దష్టి సారించడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎటువంటి సమస్య ఉన్న జిల్లా కలెక్టర్ దష్టి తీసుకొని వస్తే పారదర్శకంగా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏ సమాచారం కవాలన్న టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు సంప్రదించాలన్నారు. పత్రికలలో వచ్చే ప్రతికూల అంశాలపై రీజాయిండర్స్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సూపరింటెండెంట్ జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు ఓటర్ల పరిశీలన సమయంలో వారి వెరిఫై చేసి తప్పుడు సంతకాలు చేస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని, అదే విధంగా గ్రామాల్లో దండోరా, సినిమా థియేటర్లలో ఒక నిమిషం నిడివితో స్లైడ్స్ రూపంలో ప్రదర్శించేలా చర్యలను తీసుకోవాలని కోరారు.సమావేశంలో డిఆర్‌ఓ నాగేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీగల్ జనరల్ సెక్రెటరీ పుల్లారెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా, బిఎస్పి జిల్లా ఇంఛార్జి జి.అరుణ్ కుమార్, బిజెపి పార్టీ ప్రతినిధి నరసింహవర్మ, ఎన్నికల సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడి చేసిన ఎబివిపి నాయకులను అరెస్ట్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ




కర్నూలు సెప్టెంబర్ 08, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లాలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్‌పైన దాడిని వ్యతిరేకిస్తూ ఈరోజు కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య జంక్షన్లో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి సిటీ కార్యదర్శి సాయి ఉదయ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకుల దాడులు పెరిగిపోతున్నాయని వారు అన్నారు తెలంగాణ రాష్ట్ర ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల భాగంగా ఈనెల 8 నుండి 10వ తేది వరకు జరుగుతున్నా ప్లీనరీ సమావేశాలు సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నిన్న అర్ధ రాత్రి వేళ ఎస్ఎఫ్ఐ జెండాలు, తోరణాలతో ముస్తాబు చేస్తున్నా నాయకులను ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులు దాడిచేసి తీవ్రంగా గాయపరిచారాని ఆ దాడిలో సంగారెడ్డి జిల్లా కార్యదర్శి రమేష్‌కు తలకు బలమైన గాయం కావడం మరియు ఇతర నాయకులకు స్వల్ప గాయాలవడం జరిగింది దీనిని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఏబీవీపీ గుండాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడకుండా వాళ్లకు వత్తాసు పలికే విధంగా ఏబీవీపీ నాయకులు ఉన్నారని వారు అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఈ రకమైన దాడులను మేధావులు విద్యావేత్తలు ప్రజాసంఘాల నాయకులు ఖండించాలని వారు అన్నారు అన్నారు ఈదాడికి పాల్పడినటువంటి ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకులను అరెస్టు చేసి తక్షణమే రిమాండ్ కు పంపించాలని ఎబివిపి విద్యార్థి సంఘాన్ని దేశంలో లేకుండా బ్యాన్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు అమర్ ఉపాధ్యక్షుడు మల్లేష్ నాయకులు రాజు మహేంద్ర మాధవస్వామి విజయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న టి.జి భరత్



కర్నూలు సెప్టెంబర్ 08, మనం న్యూస్ :టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుతో జరిగిన రివ్యూ మీటింగ్ లో కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ పాల్గొన్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లెకు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు వచ్చారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ ఇంచార్జీలతో కలిసి చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న టి.జి భరత్ కర్నూల్లోని వార్డుల్లో తిరుగుతూ ఇప్పటికే భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టామని, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కూడా కర్నూల్లో మొదలు పెట్టినట్లు చంద్రబాబు దష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. పార్టీ నుండి వచ్చిన సూచనల మేరకు ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళుతున్నట్లు వివరించానని భరత్ తెలిపారు. రానున్న ఎన్నికల దష్ట్యా పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు అధ్యక్షుడు బి.టి నాయుడు పాల్గొన్నారు.

## ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోడి



కర్నూలు, సెప్టెంబర్ 08, మనం న్యూస్: ప్యాచ్ వర్క్ పేరుతో లక్ష్మీనగర్ క్రిస్టయిన్ అసెంబ్లీ చర్చి నుండి వికాస్ స్కూల్ వరకు సందు సందులో గుంతలు తవ్వి చిన్నారుల నుండి ద్విచక్ర వాహనాలకు,ఆటోలకు కూడా దారిలేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న కె.ఎం.సి అధికారులు ప్రజల బాధపట్టని అధికార పార్టీ మేయర్,ఎం.ఎల్.ఏ ప్రతిపక్ష పార్టీ కార్పొరేటర్ అని సీపీఎం వార్డు కమిటీ ఒక ప్రకటనలో పేర్కొంది గత వారం రోజులుగా 24 వ వార్డులో ప్యాచ్ వర్క్ కోసమని పాలకొట్టలు,మద్దూరు నగర్ వీధులలో గుంతలు తవ్వరు ప్యాచ్ వర్క్ పనులు నత్తనడకన చేస్తున్నారు చేసినపని కూడా నాణ్యత లేదు మొత్తం రోడ్డును వెడల్పుగా తవ్వుతారు రెండు మూడురోజులకు పని చేసే చేస్తారు లేదా అలానే ఉంచుతారు ఆఫ్ రోడ్ తవ్వి వేయకుండా మొత్తం తవ్వి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ మొత్తం తవ్వి వేయటం వెంటనే వాహనాలు పోవటం వేసినది దెబ్బ తినటం ప్రజలకు ఇబ్బందే కాకుండా ప్రజల సొమ్ము దుర్వినియోగం చేస్తున్నా అధికారులపై చర్యలు తీసుకోవాలి అని సీపీఎం 24 వ వార్డు కమిటీ డిమాండ్ చేసింది నిన్న క్రిస్టయిన్ అసెంబ్లీ నుండి వికాస్ స్కూల్ వరకు తీశారు నిత్యం రద్దీగా ఉండే రోడ్,వందలాది మంది విద్యార్థులు సైకిల్, ఆటోలు మోంటిస్సోరి, నారాయణ, చైతన్య,వికాస్,ఆర్.ఆర్,రామకష్ణ ,

# మహిళల జీవితాలు మార్చేందుకే మహాశక్తి పథకం

(మొదటిపేజీ తరువాయి)

సంపాదిస్తున్నారు. ఆడవారికి బ్రెయిన్ కుడివైపున బ్లడ్ సర్క్యులేషన్ ఎక్కువ ఉంటే, మగవారికి ఎడమవైపున ఎక్కువ ఉంటుంది. తెలివితేటల్లో మగవాళ్లకంటే ఆడవాళ్లే మిన్న అని ఇటీవలే నిరూపితమైంది. భగవంతుడు మహిళలకు ఓర్పు, సహనం అందించాడు. కుటుంబాల నిర్వహణతో పాటు, బిడ్డల్ని ప్రయోజకుల్ని చేయడంలో మీకు మీరేసాటి. 1997లో ఆడబిడ్డలు పుడితే దండగని భావిస్తున్న రోజుల్లో బాలికా శిశుసంరక్ష పథకం తీసుకొచ్చి, ఆడబిడ్డ పుట్టిన వెంటనే తనపేరుతో బ్యాంకులో రూ.5వేలు ఫిక్స్ డ్ డిపాజిట్ చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే. తరువాత ఆ డబ్బుని పెళ్లి కోసం, ఆడబిడ్డల చదువుకోసం వినియోగించేలా చేశాను. మగపిల్లలతో సమానంగా ఆడబిడ్డలు చదువులో రాణించాలని 8, 9, 10 తరగతుల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు అందించాను. మహిళలు కట్టెలపొయ్యిల పై వంటచేస్తూ కన్నీళ్లు పెడుతుండటాన్ని చూసి ఓర్వలేక, దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించాను. ఒకప్పుడు గ్రామాల్లో మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు రోడ్లపైకి వెళ్లేవారు. కాలకత్యాల సమయంలో వారు పడే ఇబ్బందులు, అవమానాలు గమనించి ఉచితంగా మరుగుదొడ్లు కట్టించింది టీడీపీ ప్రభుత్వమే. 2014-19 మధ్య డ్వాక్రా సంఘాలకు రూ.8,500కోట్ల రుణమాఫీ చేశాం. పసుపు కుంకుమ కింద రూ.10వేలకోట్ల ఆర్థికసాయం అందించాను. 11 రకాల ఉచిత వైద్యపరీక్షలు మహిళలకు ఉచితంగా చేయించాం. బాలింతలకు, గర్భిణులకు అన్న అమత హస్తం పథకం కింద బలవర్ధకమైన పౌష్టికాహారం అందించింది టీడీపీ ప్రభుత్వమే. నవజాత శిశువులకు బేబీకిట్లు అందించాం. సామూహిక శ్రీమంతాలు జరిపించాం. పెళ్లికానుక కింద యువతులకు ఆర్థికసాయం అందించాం. తల్లికి వందనం కార్యక్రమం తీసుకొచ్చి తల్లులపై బిడ్డల్లో గౌరవాభి మానాలు పెంచాం.

### వైసీపీలో కీచకులు... కేసులున్న వారే ఆపార్టీలో ఎంపీలు, ఎమ్మెల్యేలు :

వైసీపీలో కీచకులే ఎక్కువ. ఆడవాళ్లపై వేధింపులకు పాల్పడిన ముగ్గరికి జగన్ రెడ్డి ఎంపీ సీట్లు ఇచ్చాడు. ఎమ్మెల్యేలు, ఎంపీలపై 400లకు పైగా కేసులున్నాయి. వైసీపీ ప్రభుత్వం నిత్యావసరాలధరలు పెంచడంతో మహిళలు ఇబ్బందులు ఎక్కువయ్యాయి. నిత్యావసరాలతో పాటు పెట్రోల్ డీజిల్, బియ్యం, నూనెలు, వంటగ్యాస్ ధరలు పెరిగాయి. కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు విపరీతంగా పెంచారు. వీటన్నింటిపై వైసీపీ మేం పెంచలేదని సమాధానం దాటవేస్తుంది. కానీ ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడే ధరలు పెంచారు. మహిళల జీవితాలు రోడ్డునపడేసేలా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుపుతున్నారు. ఈ ముఖ్యమంత్రి మద్యపాన నిషేధం చేశాకే మరలా మీ వద్ద కు వచ్చి ఓటు అడుగుతాను అని మహిళల్ని నమ్మించాడు. మద్యాన్ని నిషేధించకుండా నాసిరకం మద్యం విక్రయిస్తూ, ప్రజల రక్తం తాగుతున్నాడు. మద్యం అమ్మకాలతో ఇప్పటికే చాలా కుటుంబాలు చితికిపోయాయి, మరోపక్క గహహింస ఎక్కువైంది. దాంతో నేరాలుఘోరాలు పెరిగాయి. మద్యం కొనలేక చాలామంది గంజాయి సేవిస్తున్నారు. దాంతో నేరాలు ఇంకా ఎక్కువయ్యాయి. మహిళలపై అ త్యాచారాలు, నేరాలు, ఘోరాల్లో రాష్ట్రం దేశంలోనే ముందుంది. నేరాలు ఘోరాల్లో జాతీయ స్థాయితో పోలిస్తే, రాష్ట్రంలో 44శాతం అధికం. సెక్సువల్ వేధింపులు జాతీయస్థాయికంటే 65 శాతం ఏపీలోనే అధికం. ప్రతి మూడు గంటలకు ఒక మహిళపై దాడి, ప్రతి 8 గంటలకు ఒక అత్యాచారం జరుగుతున్నాయి. టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు మహిళల రక్షణకోసం తీసుకొచ్చిన ఫోర్త్ లయన్ యాప్ ను దిశా యాప్ అని పేరు మార్చారు. దానివల్ల ఎలాంటి ఉపయోగం లేకుండా చేసింది ఈ ప్రభుత్వం. నిర్భయనిధి కింద కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధుల్ని టీడీపీ ప్రభుత్వం 5.4శాతం ఖర్చుపెట్టింది. ఈ ప్రభుత్వం నాలుగేళ్లలో కేవలం 1.4శాతమే ఖర్చుపెట్టింది :ఆడబిడ్డల రక్షణ అనేది ఈప్రభుత్వంలో గాల్లో దీపంగా మారింది. ఆడబిడ్డలపై రాష్ట్రంలో జరుగుతున్న దాడుల్లో 76 శాతం మద్యం, ఇతర మాదకద్రవ్యాల ప్రభావంతో జరుగుతున్నవే. ఆడబిడ్డల సురక్షణ విషయంలో మనరాష్ట్రం దేశంలో అట్టడుగున 22వ స్థానంలో నిలిచింది. అదీ ఈ ప్రభుత్వ ఘనత. డ్వాక్రా, అంగన్ వాడీ సహా అన్ని విభాగాల్లోని మహిళలు ఈ ప్రభుత్వ దుర్మార్గపు, అరాచక పాలనకు బలయ్యారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. ఎవరు ఏమైపోయినా, రాష్ట్రం ఎటు పోయినా మాకు అవసరంలేదు.. మాకు కావాల్సింది దోపిడీనే అన్నట్టు అధికార పార్టీ వారు వ్యవహరిస్తున్నారు. సాయంత్రమైతే ఇసుకలో ఇంతవచ్చింది.. మద్యంపై ఇంతవచ్చిందని లెక్కలు వేసుకుంటున్నారు తప్ప... ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివద్ధి వీళ్లకు పట్టడంలేదు. మనపేర్లతో రూ.10లక్షలకోట్ల అప్పులు తెచ్చారు. దానికి రూ.లక్షకోట్ల వడ్డీ కట్టాలి. ప్రభుత్వమే నడాపాలా..జీతాలే ఇవ్వాలా.. సంక్షేమమే అందించాలా.. అప్పులే కట్టాలా? ఏం చేయాలో తెలియని పరిస్థితి. అప్పులు చేయడం ఆ సొమ్ముని దుర్వి



నియోగం చేయడం వీళ్లకు అలవాటైంది. వీళ్లు చేసిన అప్పులు ఇప్పుడే పుట్టిన పిల్లలు కూడా కట్టాలి. 25ఏళ్ల పాటు మద్యంపై వచ్చే ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు తీసుకొచ్చారు. అయినా ఎవరూ భయపడాల్సిన పనిలేదు.

### బాబు ష్యూరిటీ :

భవిష్యత్‌కు గ్యారెంటీ అనే కార్యక్రమం తీసుకొచ్చాను. దానిలో భాగంగా మహాశక్తి పథకంలో మహిళలకు అనేక పథకాలు ప్రకటించాను. తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే, ఒక్కొక్కిరికీ ఏటా రూ.15వేలు అందిస్తాను. ఆడబిడ్డ నిధి కింద 19 ఏళ్లు పైబడి 60ఏళ్ల లోపు మహిళలకు నెలకు రూ.1500లు అందిస్తాను. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణంతో పాటు, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తాను. మీ చేతుల్లో ఉండే సెల్ ఫోన్ల ద్వారానే మీకు ఆదాయం వచ్చేలా కొత్త ప్రణాళికలు ప్రకటిస్తాను. ఇంట్లోనే ఉండి మీరు మీజీవితాలు బాగుచేసుకునేలా, సంపద సష్టించే విధానానికి శ్రీకారం చుట్టబోతున్నాను. నా ఆలోచనలు సాకారం కావాలంటే అందుకు మీ సహకారం ఎంతో అవసరం. అదే విధంగా మీ బిడ్డలకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తాను. ఉద్యోగం వచ్చేవరకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భతి అందిస్తాను. భవిష్యత్‌లో విద్యుత్ ఛార్జీలు పెరగకుండా, నాణ్యమైన విద్యుత్ అందిస్తాను. ఇప్పుడు నెలానెలా కట్టే విద్యుత్ బిల్లు సొమ్ము మీకే మిగులుతుంది. అలానే పెట్రోల్ డీజిల్‌కు బదులు విద్యుత్‌తో నడిచే వాహనాలు అందుబాటులోకి వస్తాయి. ఆ విధంగా కూడా మీకు మేలు జరుగుతుంది. రైతులకోసం అన్నదాత పథకం కింద ఏటా రూ.20వేల ఆర్థికసాయం ప్రకటించాను. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీల రక్షణకోసం తీసుకోవాల్సిన చర్యలన్నీ తీసుకుంటాను. నేను మీకు చెప్పేదొకటే. సాంకేతిక పరిజ్ఞానంతో, తెలివితేటలతో ఏదైనా సాధించవచ్చు. నేను చెప్పింది విని వదిలేయడం కాదు...మనసుపెట్టి ఆలోచించండి. మగవాళ్లు నేను చెప్పినదానిపై సంశయిస్తారు గానీ, ఆడబిడ్డలు తూచా తప్పకుండా పాటించారు. అందుకే మీరంటే నాకు అభిమానం. రాబోయే రోజుల్లో మంచి రోజులు చూస్తారు. మీద్వారా మీ కుటుంబాన్ని పైకి తీసుకొచ్చే బాధ్యత నాది.

### మహిళల అభిప్రాయాలు.. సందేహాలు, సమస్యలపై చంద్రబాబు నాయుడు స్పందన :

విధ్వంసం, అణచివేతధోరణి, వేధింపులకు పాల్పడటమే ఈ ప్రభుత్వానికి తెలుసు. ఈ ప్రభుత్వం, ఈ దుర్మార్గుల వల్ల నష్టపోయిన ప్రతి ఆడబిడ్డకు అండగా ఉంటాను. భవిష్యత్ లో వారికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయడంతో పాటు, సొంత కుటుంబసభ్యుల్లా వారికి అండగా ఉంటాను. ప్రజలకోసం చేసే పనిలో ఉత్సాహం, ఆనందం ఉంటాయి. అందుకే అలసిపోను. అలానే మనం తినే తిండి చాలా ముఖ్యం. పోషకాలతో కూడిన మితాహారం తీసుకుంటే శరీరం, మెదడు చురుగ్గా ఉంటాయి. నాకు డబ్బుపై, పదవులపై వ్యామోహం లేదు. తెలుగుప్రజలు ఎక్కడున్నా అన్నిరంగాల్లో ముందుండాలి అన్నదే నా ఆలోచన. జగన్‌లా డబ్బు వ్యామోహంతో, అహంకారంతో పనిచేస్తే ఆరోగ్యం, ఆనందం జీవితం ఏవీ ఉండవు. ఆనాడు మీకు ఖర్చు తగ్గించాలనే అన్నాక్యాంటీన్లు పెట్టాను. రోజు మొత్తం తిన్నా రూ.15లు కాదు. పెళ్లికానుక, చంద్రన్నబీమా పథకాల్ని ఈసారి ఇంకా సమర్థవంతంగా అమలుచేస్తాం. ముస్లిం కుటుంబాలకు సంక్రాంతి కానుక రంజాన్ తోఫా అందించాము

### ప్రజలకు అండగా :

రక్షణగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులే నీతితప్పి వ్యవహరిస్తున్నారు. ప్రజల, ప్రభుత్వ ఆస్తులు దోచుకుంటూ ప్రజలపైనే దాడిచేస్తున్నారు. ముఖ్యమంత్రి చెడుమార్గంలో ఉంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు సక్రమంగా ఉంటారా? అందుకే భూకబ్జాలు, ఇసుకదందాలు, మద్యంవ్యాపారం, వనరులదోపిడీలో మునిగితేలుతున్నారు. ఓటుని సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే ఇలాంటి దుర్మార్గుల ఆటకట్టించవచ్చు. ఓటుకి రూ.5వేలు ఇచ్చాడు.. పాపం అంటే మిమ్మల్ని చూసి పాపం అనాల్సిన పరిస్థితి వస్తుంది. మీ సొమ్ము లక్షల్లో కొట్టేసి మీకు రూ.5వేలు ఇవ్వగానే సంబరపడకండి. మీరు ధర్మాన్ని కాపాడితే అదే మిమ్మల్ని కాపాడుతుంది. అధర్మా న్ని ప్రోత్సహిస్తే అదే మిమ్మల్ని దహిస్తుంది. ప్రతి మతం ఇదే చెబుతోంది. నాకు ఏమాత్రం సమయం దొరికినా నా శ్రీమతితో మాట్లాడతాను. ఇంకా టైమ్ ఉంటే నా మనవడితో మాట్లాడతాను. రాజకీయపరమైన విషయాలు లోకేశ్‌తో చర్చిస్తాను. నాకు ఉండేది తక్కువ సమయమే. నా కుటుంబసభ్యులు నన్ను అర్థం చేసుకుంటారు. 30 ఏళ్లక్రితం నేను చేసిన మంచిని, అభివద్ధిని చాలామంది మర్చిపోయారు. హైదరాబాద్ నగరాభివద్ధిలో నా పాత్ర సుస్పష్టం. మీరందరూ సెల్ ఫోన్లు వాడుతున్నారు. వాటి ఉపయోగం గురించి ఎప్పుడో ఆలోచించాను. కొందరు పనులు చేయకుండా కాలక్షేపంతో, మోసాలు..అబద్ధాలతో గెలుస్తారు. నేను అలాంటి వాడిని కాను. ఐదేళ్లలో మీ ఖర్చు ఎంత.. మీఆదాయమెంతో ఆలోచించండి. ఒకప్పుడు మీ ఎమ్మెల్యే ప్రజలకు భయపడేవాడు. ఇప్పుడు మీరు ఎమ్మెల్యేలకు భయపడుతున్నారు. మీ భవిష్యత్ మీ చేతుల్లోనే ఉంది. సరైన నాయకుడిని ఎంపిక చేసుకుంటే మీ భవిష్యత్ బంగారు భవిష్యత్ అవుతుంది. నేను మంచి చేశానంటే అధికారం ఉండబట్టే చేశాను. అది లేకుండా ఎన్నిచెప్పినా ప్రజలు గ్రహించరు. మంచి నాయకుడు ఉంటే రాష్ట్రం, దేశం బాగుపడతాయి. మంచి ఇల్లా లు ఉంటే కుటుంబం బాగుంటుంది.. తద్వారా సమాజం బాగుపడుతుంది. నేను ఓట్లకోసం పనిచేయడం లేదు..చేయను. ప్రజలకోసమే పనిచేస్తాను. పుస్తకాల్లో చదివి రాసేకంటే ఆలోచనతో, జ్ఞానంతో రాస్తే మంచి మార్కులు వస్తాయి. ఆర్టీసీలో మహిళలు కండక్టర్లుగా ఉన్నారంటే టీడీపీ ప్రభుత్వ ఆలోచనే. మహిళలకు బస్సుల్లో కొన్ని సీట్లు రిజర్వు చేసింది మనమే. మహిళలకు పురుషులతో ఆస్తిలో సమానహక్కు కల్పించింది టీడీపీనే. ఎవరో చేశారని మనం చేయడంలేదు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం ఎక్కడోచూసి ప్రకటించింది కాదు. ప్రపంచంలో రాబోయే మార్పులను ముందే ఊహించి నిర్ణయాలు తీసుకునే వ్యక్తిని నేను. ఇతను వచ్చాక మంచిని వదిలేసి విధ్వంసానికే తెరలేపాడు. ప్రజలకోసం, వారి బాగు... భవిష్యత్ కోసం చేసేదే సుపరిపాలన. అసాధ్యమైనవి చేస్తానని చెప్పి ఓట్లు దండుకోవడం నాకు తెలియదు. జగన్ రెడ్డి మద్యాన్ని నిషేధిస్తానన్నాడు. మద్యాన్ని నిషేధించాకే మరలా ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని కూడా చెప్పాడు అధికారంలోకి వచ్చాక దశలవారీగా చేస్తానని మాటమార్చి, ధరలు పెంచాడు. తాగేవాళ్లు తగ్గుతారని కుంటిసాకులు చెప్పాడు. మనసులో డబ్బులు సంపాదించాలనే ఆలోచన పెట్టుకొని, చివరకు డిస్టలరీలు, మద్యం విక్రయాలు అన్నీ తానే నిర్వహిస్తున్నాడు. పేదలపక్షపాతిని అంటూ పేదల సొమ్ము కొట్టేస్తున్నాడు. మద్యంపై వచ్చే ఆదాయాన్ని 25ఏళ్లు తాకట్టుపెట్టి అప్పులు తెచ్చాడు. ఇదే మోసం, దగా. విశ్వసనీయత అనేది మనం చేసే పనుల్ని బట్టే వస్తుంది. టీడీపీ ప్రభుత్వం రెండుసార్లు డీఎస్సీలు నిర్వహించి, 18వేల ఉద్యోగాలు ఇచ్చింది. మరలా అధికారంలోకి రాగానే డీఎస్సీలు పెట్టి, అర్హులకు న్యాయం చేస్తాం. మీరు ఇచ్చిన సూచనలు, మీ అవగాహన చాలా బాగుంది. నేను చెప్పిన విషయాలపై మీరు ఆలోచించండి. తెలుగుదేశంపార్టీని గెలిపించడానికి పనిచేయండి. మహాశక్తి పథకాలపై ప్రతి కుటుంబానికి అర్థమయ్యేలా చెప్పండి. 'బాబు ష్యూరిటీ : భవిష్యత్‌కు గ్యారెంటీ' పత్రం మా ఏజెంట్ (పార్టీ మనిషి) మీకు అందిస్తారు. దానిపై ఉండే ఆర్ కోడ్ స్కాన్ చేయండి. సెల్ ఫోన్ ద్వారా సెల్ఫ్ రిజిస్ట్రేషన్ చేసుకోండి. దానిపై అక్నాలెడ్జ్ మెంట్ ఇస్తాం. ప్రభుత్వం రాగానే దానిలోని వివరాల ప్రకారం ప్రతి కుటుంబానికి న్యాయం చేస్తాం. అదే 'బాబు ష్యూరిటీ : భవిష్యత్ కు గ్యారెంటీ ' ప్రధాన ఉద్దేశమని చంద్రబాబు నాయడు అన్నారు.

## స్కిల్ యూనివర్స్ పేరుతో డ్యాష్ బోర్డు ఏర్పాటు

- నైపుణ్యాభివద్ధి,శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలలో అధ్యాపక నియామకాలకు దిశానిర్దేశం
- విజయవాడ క్యాంపు కార్యాలయంలో మంత్రి బుగ్గన అధ్యక్షతన సమీక్ష

అమరావతి, సెప్టెంబర్, 08, మనం న్యూస్ : ,'స్కిల్ యూనివర్స్' పేరుతో డ్యాష్ బోర్డు ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. పులివెందుల న్యాక్ సెంటర్, పీఏడీఏ(పడ) యువతకు మరింత ఉపయోగపడేలా మంత్రి ఆదేశాలు ఏపీఎస్ఎస్డీసీ ఆధ్వర్యంలో తీర్చిదిద్దుతోన్న ఈ డాష్ బోర్డును త్వరలోనే ఆవిష్కరించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విజయవాడ ఆటోనగర్ లోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి బుగ్గన అధ్యక్షతన శుక్రవారం సమీక్ష సమావేశం జరిగింది. ట్రైనింగ్, ప్లేస్ మెంట్ లకు సంబంధించిన సమగ్ర సమాచారం యువతకు ఎప్పటికప్పుడు తెలిసేలాడాష్ బోర్డును తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి బుగ్గన పేర్కొన్నారు. ఏపీఎస్ ఎస్డీసీ, సీడ్యాప్, న్యాక్ సంయుక్త శిక్షణ వివరాలు పోర్టల్‌లో అప్‌లోడ్ చేసేలా కసరత్తు చేస్తున్నామన్నారు. రాష్ట్ర యువతీ, యువకులు నైపుణ్య శిక్షణ కోసం నమోదు చేసుకునే వారు, శిక్షణ దశలో ఉన్నవారు, శిక్షణ పూర్తి చేసుకున్నవారు, ఉద్యోగాల్లో ప్లేస్ అయినవారుబీ ఇలా సమగ్ర సమాచారం ఆన్ లైన్ పోర్టల్‌లో అప్ డేట్ చేయనున్నట్లు మంత్రి వివరించారు. యువత నమోదు చేసిన వ్యక్తిగత వివరాలతో కరిక్యులమ్ వీటే(రెజ్యూమె) తయారయ్యే అత్యాధునిక వెసులుబాటు కల్పిస్తున్నట్లు డాష్ బోర్డు సౌకర్యాల గురించి నైపుణ్యాభివద్ధి, శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ మంత్రికి తెలిపారు. ఆధార్ లాగ్ఇన్, కాప్చ పాస్ వర్డ్‌తో ఎవరైనా సులభంగా లాగిన్ అయ్యేలా తీర్చిదిద్దుతున్నామని ఏపీఎస్ఎస్డీసీ ఎండీ వినోద్ కుమార్ మంత్రి బుగ్గనకు వివరించారు. వెబ్ పోర్టల్ పై తుది కసరత్తు జరుగుతుందన్నట్లు తెలిపారు. వాటర్ మేనేజ్ మెంట్%డ్%ప్లంబింగ్ స్కిల్ కౌన్సిల్‌లో ఏపీఎస్ఎస్డీసీ సాధించిన అవార్డును మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా నైపుణ్యాభివద్ధి, శిక్షణ శాఖ కార్యదర్శులు, ఎండీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లను మంత్రి అభినందించారు.




### సాంకేతిక విద్య, ఉపాధి శిక్షణపైనా మంత్రి బుగ్గన సమీక్ష :

ంకేతిక, నైపుణ్య విద్య నేర్చుకునే యువతీయువకులకు అధ్యాపకుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. ల్యాబ్ టెక్నిషిన్లు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. ఆవశ్యకతే ప్రామాణికంగా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్, రెగ్యులర్ ఉద్యోగాల ప్రాధాన్యత తెలిసేలా ఒక నివేదిక అందించాలని ఉపాధి, శిక్షణ శాఖ, సాంకేతిక విద్యా శాఖ డైరెక్టర్లను మంత్రి బుగ్గన ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలు, హాస్టల్ లలో తక్షణం చేపట్టాల్సిన నియామకాల వివరాలను టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నాగరాణి మంత్రి బుగ్గన దష్టికి తీసుకెళ్లారు. అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లు, డిప్యూటీ ట్రైనింగ్ ఆఫీసర్ల నియామకానికి చొరవ చూపాలని ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ నవ్య మంత్రిని కోరారు. మంత్రి బుగ్గన సానుకూలంగా స్పందిస్తూ ..తన సూచనల మేరకు ఉద్యోగాలపై స్పష్టమైన జాబితా సిద్ధం చేయాలని మంత్రి బుగ్గన మార్గనిర్దేశం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో నైపుణ్యాభివద్ధి, శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, సాంకేతిక విద్య శాఖ డైరెక్టర్ నాగరాణి, ఏపీఎస్ఎస్డీసీ ఎండీ డాక్టర్ వినోద్ కుమార్, ఉపాధి,శిక్షణ శాఖ డైరెక్టర్ నవ్య, సీడ్యాప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పార్థసారధి, ఏపీఎస్ఎస్డీసీ ఈడీ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణతత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ఇస్కాన్ సంస్థ ప్రచారం చేయడం అభినందనీయం

- రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్



కర్నూలు సెప్టెంబర్ 08, మనం న్యూస్: శ్రీకష్ణతత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ కష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్ సంస్థ )ప్రచారం చేయడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూలు నగరంలోని ఇస్కాన్ టెంపుల్ నందు శ్రీ కష్ణాష్టమి వేడుకలతో పాటు, ఇస్కాన్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీల ప్రభుపాదుల వారి 127వ వ్యాస పూజా మెత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని ఇస్కాన్ టెంపుల్ లో జగన్నాథ బలదేవ, సుభద్ర మాయిలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు .ఈ సందర్భంగా ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేశ్ ను శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికను అందజేశారు .ఇస్కాన్ టెంపుల్ లో శ్రీ కష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని చిన్నారులచే సాంస్కతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అభినందించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో శ్రీ కష్ణ జన్మాష్టమి వేడుకలను ఇస్కాన్ సంస్థ ఘనంగా నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. మన సంస్కతి సాంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# విరాట్ అద్భుతాలు చేస్తాడని ఆశిస్తున్నా

భారత్లో జరుగనున్న వన్డే ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అద్భుతాలు చేస్తాడని దక్షిణాఫ్రికా మాజీ ప్లేయర్ ఏబీ డివిలియర్స్ పేర్కొన్నాడు. ప్రస్తుత తరంలో కోహ్లీనే మేటి ఆటగాడని గతంలోనే పలుమార్లు బల్లగుద్ది చెప్పిన ఏబీడీ.. తన నమ్మకాన్ని కోహ్లీ నిలబెడ తాడని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) తరఫున చాన్నాళ్ల పాటు కలిసి ఆడిన వీరిద్దరి మధ్య చక్కటి స్నేహం ఉన్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం కూడా.. ఏబీడీ.. కోహ్లీతో అనుబంధం కొనసాగిస్తూనే ఉన్నాడు. వన్డే వరల్డ్ కప్ ప్రారంభానికి నిండా నెల రోజులు కూడా లేని సమయంలో ఏబీడీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'మెగాటోర్నీలో కోహ్లీ ఆట చూసేందుకు చాలా ఉత్సుకతతో ఎదురు చూస్తున్నా. అతడి విన్యాసాలు చూసేందుకు ఆగలేకపోతున్నా. భారత్ తరఫున అతడు ప్రత్యే కమైన ప్రదర్శన చేస్తాడనే నమ్మకం ఉంది' అని డివిలియర్స్ పేర్కొన్నాడు. వచ్చే నెల 5 నుంచి వరల్డ్ కప్ ప్రారంభం కానుండగా.. తొలి పోరులో గత ఫైనలిస్టు ఇంగ్లండ్, న్యూజిలాండ్ తలపడనున్నాయి. చివరి సారిగా భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్లో మహేంద్రసింగ్ ధోనీ నాయకత్వంలోని భారత జట్టు టైటిల్ గెలుచుకోగా.. మరోసారి సొంతగడ్డపై జరుగనున్న టోర్నీలో కప్పు కొట్టి మూడో టైటిల్ ఖాతాలో వేసుకోవాలని టీమ్ఇండియా తహతహలాడుతున్నది. వరల్డ్ కప్‌లో భాగంగా అక్టోబర్ 8న చెన్నై వేదికగా తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది.


# కోహ్లీతో ఆ విషయాలే మాట్లాడతా




భారత జట్టు మూలస్తంభాలైన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మధ్య పొరపొచ్చులు ఉన్నాయనే వార్తలు అప్పుడప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ ఉంటాయి. గ్రౌండ్ బయట జరిగే విషయాలను పెద్దగా పట్టించుకోమని ఈ ఇద్దరు గతంలో ఎన్నో సార్లు చెప్పినా.. ప్రతిసారి కోహ్లీ, రోహిత్ మధ్య విబేధాలు అనే పుకార్లు పుట్టు కొస్తూనే ఉంటాయి. ఈ క్రమంలోనే వన్డే ప్రపంచ కప్ సమీపిస్తున్న నేపథ్యంలో కోహ్లీతో తన బంధం గురించి కెప్టెన్ రోహిత్ శర్మ ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. విరాట్‌తో ఎలాంటి విషయాల గురించి చర్చిస్తాడో వాటిని హిట్మ్యాన్ వెల్లడించాడు. దీంతో పాటు హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌పై కూడా రోహిత్ ప్రశంసలు కురిపించాడు. ఆటగాళ్ల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చూసుకోవడంలో మిస్టర్ డిపెండబుల్ది కీలక పాత్ర అని హిట్‌మ్యాన్ పేర్కొ న్నాడు.'నేను కోహ్లీ కలిసి క్రీజులో ఉన్నప్పుడు సాధా రణంగా ఎవరు బౌలింగ్ చేస్తున్నారు. వాళ్లను ఎలా ఎదుర్కోవాలి. వాళ్ల బలహీన తలేంటి.. ఎటువైపు షాట్లు ఆడితే సులువుగా పరుగులు వస్తాయి అనే విషయాలు ఎక్కువగా మాట్లాడుకుంటాం. ఇక మ్యాచ్ బయట అయితే.. త్వరలో ఆడనున్న సిరీస్లు ఏవి, అందులో ప్రమాదకర ప్లేయర్లు ఎవరు.. వాళ్లపై కన్నేసి ఉంచడం ఇలాంటివి చర్చించుకుంటాం' అని రోహిత్ వెల్లడించాడు. అంతర్జాతీయ క్రికెట్లో అపార అనుభవం ఉన్న రాహుల్ ద్రవిడ్ గురించి మాట్లాడేంత పెద్దవాడిని కాదన్న రోహిత్.. 'రాహుల్ ద్రవిడ్ భాయ్ విషయానికి వస్తే.. ఆయనపై నాకు చాలా గౌరవం ఉంది. ప్లేయర్లు, సపోర్టింగ్ స్టాఫ్ ఎవరితోనూ కమ్యూనికేషన్ గ్యాప్ ఉండటం ద్రవిడ్కు ఇష్టం ఉండదు. విషయం ఏదైనా సంబంధిత వ్యక్తం ముందే చెప్పేస్తాడు. దీంతో అందరూ కలివిడిగా ఉంటారు' అని అన్నాడు.

# ఆగస్టు నెల 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు

## రేసులో ఇద్దరు పాక్ క్రికెటర్లు







అంతర్జాతీయ క్రికెట్ మండలి 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు ఆగస్టు నెల నామినీస్ పేర్లను వెల్లడించింది. పురుషుల విభాగంలో ఈ అవార్డు కోసం ఇద్దరు పాకిస్థాన్ క్రికెటర్లు పోటీ పడుతున్నారు. పాక్ కెప్టెన్ బాబర్ ఆజాం, ఆల్రౌండర్ షాదాబ్ ఖాన్ నామినీస్ దక్కించుకున్నారు. వెస్టిండీస్ విధ్వంసక ఆటగాడు నికోలస్ పూరన్ కూడా ఈసారి రేసులో నిలిచాడు. అఫ్గనిస్థాన్తో జరిగిన మూడు వన్డేల సిరీస్లో బాబర్, షాదాబ్ అద్భుతంగా రాణించారు. మహిళల విభాగంలో ఆగస్టు నెలకు గానూ ఈ అవార్డు కోసం ముగ్గురు ఆల్రౌండర్ల మధ్య పోటీ నెలకొంది. మలేషియా నుంచి తొలిసారిగా ఓ క్రికెటర్ ఈ అవార్డు బరిలో నిలిచింది. ఆమె పేరు ఐన్నా అమిజాహ్ హాషీం. అయితే.. ఆమెకు ఐర్లాండ్ ఆల్రౌండర్ అరెలె కెల్లె, నెదర్లాండ్స్ ఆల్రౌండర్ ఇరిస్ జ్విల్లింగ్‌లు గట్టి పోటీదారులుగా మారారు. అయితే.. మాజీ క్రికెటర్లు, అభిమానుల ఓట్ల ఆధారంగా ప్లేయర్ ఆఫ్ ది మంత్ విజేతను నిర్ణయిస్తారు.

# గ్రాండ్‌స్లామ్‌లో 25వ విజయం..

## టెన్నిస్ దిగ్గజం సరసన అమెరికా టీనేజర్



యూఎస్ ఓపెన్‌లో దుమ్ము రేపుతున్న అమెరికా టీనేజర్ కొకో గాఫ్ అరుదైన ఫీట్ సాధించింది. మహిళల టెన్నిస్లో దిగ్గజం సెరెనా విలియమ్స్ సరసన నిలిచింది. నిన్న జరిగిన సెమీ ఫైనల్లో చెక్ రిపబ్లిక్కు చెందిన కరోలినా మునిచ్‌ను గాఫ్ చిత్తుగా ఓడించింది. ఈ రెండేళ్లలో ఆమెకు ఇది 25 గ్రాండ్స్లామ్ విజయం. దాంతో, సెరెనా తర్వాత ఈ ఘనత సాధించిన తొలి అమెరికా క్రీడాకారిణిగా గాఫ్ రికార్డు సృష్టించింది. ఈ సీజన్లో అదరగొడుతున్న గాఫ్ యూఎస్ ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టింది. నిన్న హోరాహోరీగా జరిగిన సెమీ ఫైనల్లో గాఫ్ 6-4, 7-5తో ముచోవపై గెలుపొందింది. ఈ టీనేజ్ సంచలనానికి ఇది రెండో గ్లాండ్ స్లామ్ ఫైనల్ కావడం విశేషం. నిరుడు ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో ఇగా స్వియటెక్ చేతిలో గాఫ్ ఓడిపోయింది. దాంతో, ఈసారి ఎలాగైనా గ్రాండ్ స్లామ్ చాంపియన్గా నిలవాలనే పట్టుదలతో ఉన్న ఆమె వరల్ నంబర్ 1 అరినా సబలెంకతో తలపడనుంది. ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ ట్రోఫీ గెలిచిన సబలెంక సెమీ ఫైనల్లో మడిసన్ కీస్‌ను ఓడించి ఫైనల్కు దూసుకెళ్లింది. ఈ ఏడాది ఆమెకు ఇది రెండో గ్రాండ్‌స్లామ్ ఫైనల్. దాంతో, ఈసారి చాంపియన్‌గా ఎవరు నిలుస్తారు? అనే ఆసక్తి నెలకొంది. యూఎస్ ఓపెన్లో సబలెంక అనూహ్యంగా అగ్రస్థానానికి దూసుకెళ్లింది. 16వ రౌండ్లో స్వియటెక్ ఓటమితో నంబర్ 1 ర్యాంక్ కోల్పోయింది. దాంతో, రెండో సీడ్గా ఉన్న సబలెంక నంబర్ 1 ర్యాంక్‌కు ఎగబాకింది.

# బిజీ బిజీగా..

మనం సినిమా manamcinema




నాలుగు పదుల వయసులో అడుగుపెట్టినప్పటికీ కూడా ఎప్పటికప్పుడు డైటింగ్, ఫిట్‌నెస్ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటూ యంగ్‌గా కనపడుతున్నారు త్రిష. తొలిసారిగా నీ మనసు నాకు తెలుసు మూవీ ద్వారా కొన్నేళ్ల క్రితం టాలీవుడ్‌కి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన త్రిష అక్కడి నుండి వరుసగా అవకాశాలతో అనేక బ్లాక్ బస్టర్ సక్సెస్‌లతో తెలుగు ఆడియన్స్‌ని ఆకట్టుకుంటూ కొనసాగారు. కాగా ఇటీవల మాత్రం ఆమెకు పెద్దగా అవకాశాలు లేవు. అయితే ఇంట్రెస్టింగ్ విషయం ఏమిటంటే, తాజాగా ఆమె వరుస బడా మూవీ ఆఫర్లని అందిపుచ్చుకున్నారు. ముందుగా ఇళయదళపతి విజయ్ హీరోగా లోకేష్ కనకరాజ్ తెరకెక్కిస్తున్న లియోలో ఆమె హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలానే తలా అజిత్ కుమార్ 62వ మూవీ, ధనుష్ 50వ మూవీ, మణిరత్నం తో తదుపరి కమల్ హాసన్ చేయనున్న మూవీస్‌తో పాటు సాతురంగ వెట్టై 2లో కూడా హీరోయిన్‌గా నటిస్తున్నారు. మొత్తంగా ప్రస్తుతం ఆమె చేతిలో ఐదు సినిమాలు ఉన్నాయి. అవి కనుక సక్సెస్ అయితే హీరోయిన్‌గా త్రిషకు మరింత క్రేజ్, అవకాశాలు పెరగడం ఖాయం అంటున్నారు సినీ విశ్లేషకులు.

# పుష్ప - 2 సెట్ పిక్ షేర్ చేసిన రష్మిక



టాలీవుడ్ నటుడు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మిక మందన్న హీరోయిన్ గా సుకుమార్ తెరకెక్కిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియన్ మూవీ పుష్ప 2. మైత్రి మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్న ఈ మూవీ పై అల్లు అర్జున్ ఫ్యాన్స్ తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న నార్మల్ ఆడియన్స్ లో కూడా భారీ స్థాయి అంచనాలు ఉన్నాయి. ఇటీవల పుష్ప 1 మూవీ లో తన అద్భుత నటనకు గాను నేషనల్ అవార్డు సొంతం చేసుకున్న అల్లు అర్జున్, పుష్ప 2 లో మరింత అద్భుతంగా నటిస్తున్నట్లు చెప్తోంది యూనిట్. అలానే దర్శకుడు సుకుమార్ కూడా మూవీని గ్రాండ్ లెవెల్లో తీస్తున్నారట. అయితే విషయం ఏమిటంటే, ప్రస్తుతం వేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీ యొక్క సెట్స్ నుండి తాజాగా హీరోయిన్ రష్మిక తన ఇన్స్టాగ్రామ్ ద్వారా ఒక పిక్ ని షేర్ చేసారు. కాగా ఆమె షేర్ చేసిన హౌస్ ఇన్నర్ సెట్ పిక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీలైనంత త్వరలో షూటింగ్ మొత్తం పూర్తి చేసి పుష్ప 2 మూవీని వచ్చే ఏడాది సమ్మర్ బరిలో నిలిపేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# వాయిదా పడిన చంద్రముఖి 2 ?




పి.వాసు దర్శకత్వంలో రాఘవ లారెన్స్ మరియు కంగనా రనౌత్ ప్రధాన పాత్రల్లో నటించిన హారర్ కామెడీ ఎంటర్టైనర్ చంద్రముఖి 2 వచ్చే శుక్రవారం థియేటర్లలో రిలీజ్ కానుంది. అయితే చంద్రముఖి 2 చిత్రం సెప్టెంబర్ 15, 2023న ముందుగా అనుకున్న తేదీలో రిలీజ్ అయ్యే అవకాశాలు లేనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో బలమైన బజ్ ఉంది. ఈ చిత్రం 2 వారాల తర్వాత, సరిగ్గా సెప్టెంబర్ 28, 2023న విడుదల చేయడానికి రీ షెడ్యూల్ చేయబడినట్లు తెలుస్తోంది. సినిమా యొక్క విజువల్ ఎఫెక్ట్లను మెరుగుపరచడానికి ప్రొడక్షన్ టీమ్‌కి, స్టూడియోకి ఎక్కువ సమయం అవసరమని తెలుస్తోంది. ఇదే న్యూస్ వైరల్ అవుతోంది. ఈ చిత్రం వాయిదా పడటం వల్ల, విశాల్ నటించిన మార్క్ ఆంటోనీ చిత్రానికి ప్లస్ అయ్యే అవకాశం ఉంది. చంద్రముఖి 2 సెప్టెంబర్ 28న అనేక ఇతర చిత్రాలతో గట్టి పోటీని ఎదుర్కోవచ్చు. అయితే దీనిపై ప్రొడక్షన్ టీమ్ నుండి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో రాధికా శరత్ కుమార్, లక్ష్మీ మీనన్, రావు రమేష్ మరియు మహిమా నంబియార్ వంటి ప్రముఖ నటీనటులు ఉన్నారు. ఈ చిత్రానికి ఎమ్ఎమ్ కీరవాణి సంగీతం అందించారు. లైకా ప్రొడక్షన్స్ భారీ స్థాయిలో నిర్మించింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidu pet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.